


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 01, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




## ఆకాశంలో మబ్బులు.. రైతు గుండెల్లో గుబులు

- భయపెడుతున్న అకాల వర్షాలు
- మరోవైపు తగ్గిపోతున్న భూగర్భ జలాలు
- నీరుగారుతున్న దిగుబడి ఆశలు
- జిల్లాలో 1.81 లక్షల ఎకరాల్లో వరి సాగు

# రైతుల ఆందోళన..!

2లో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం రూపంలో రైతన్నను కన్నీరు పెట్టిస్తుంది. ప్రతి ఏటా అకాల వర్షాలతో పంట నష్టపోతున్న పరిహారం అందక, ప్రత్యామ్నాయ మార్గాలు చూపక పోవడంతో రైతు నష్టాల పాలవుతున్నాడు. ఈ ఖరీఫ్ సీజన్లో కూడా అకాల వర్షాలు రైతును ఆందోళనకు గురి చేస్తున్నాయి. సోమవారం నుండి ఆకాశంలో నెలకొన్న వాతావరణ మార్పులతో రైతుల్లో గుబులు మొదలైంది. మంగళవారం తెల్లవారుజామున పలుచోట్ల చిరుజల్లులు పడడంతో రైతు ఆందోళనకు గురయ్యారు. అదేవిధంగా పంట చేతికొచ్చే సమయంలో వరి పంటను వెంటాడుతున్న తెగుళ్లు దిగాలుపరుస్తోంది.



## నగరపాలక బడ్జెట్‌కు

# గ్రీన్ సిగ్నల్

- రూ.312.42 కోట్లకు ఏకగ్రీవ ఆమోదం
- నగర అభివృద్ధికి పెద్దపీట.. ఆహా ఏమి ఆ వైభోగం..!

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరపాలక సంస్థ 2026 27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమైన సమావేశం జాతీయ గీతంతో ముగిసింది.



2లో

## కొండగట్టు అంజన్న జయంతికి..

# వెళ్దాం పదండి...



- నేటి నుండి కొండగట్టులో హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు
- దీక్షల విరమణకు వేలాదిగా తరలిరానున్న భక్తులు
- వర్షం, కోతుల సమస్యతో కొనసాగుతున్న పనులు
- జయంతికి నాలుగు లక్షల లడ్డూలు తయారీ
- 900 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాట్లు

2లో

మల్యాల /ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో నేటి నుండి ఏప్రిల్ 3 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబయింది, రాష్ట్ర నలుమూలలతో పాటు, పోరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి కూడా అంజన్న దీక్షలు చేపట్టిన వేలాదిమంది స్వాములు తమ మాల దీక్షల విరమణకు అంజన్న జయంతి సందర్భంగా కొండగట్టుకు భారీ ఎత్తున తరలి వస్తుంటారు,




2లో

## ఇసుక వే బిల్లులో భారీ / అధికారుల కక్కుర్తి : 2

# గోల్‌మాల్..

- ప్రభుత్వ ఖజానాకు గండి!
- డిజిటల్ దోపిడీ..
- యూపీఐ వేదికగా ఇసుక అవినీతి..
- బయట వ్యక్తులకు డీడీల విక్రయం!
- రెవెన్యూ పెద్దల కనుసన్నల్లోనే అక్రమ దందా..
- బట్టబయలైన ఇసుక భాగోతం!
- సర్కారు ఇసుక.. ప్రైవేటు జేబుల్లోకి పైసలు...
- వే బిల్లుల వెనుక భారీ నెట్‌వర్క్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త : ఉచిత ఇసుక లేదా నిర్ణీత ధరల విధానాన్ని అమలు చేయాల్సిన అధికారులు.. తమ జేబులు నింపుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా ఇసుక రవాణాకు అత్యంత కీలకమైన వే బిల్లుల జారీలో అక్రమాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగాల్సిన ప్రక్రియను పక్కనపెట్టి, ఒక మాఫియా తరహాలో ఈ దందాను నడిపిస్తున్నారు. నిజానికి డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి)లు అధికారికంగా బ్యాంకుల ద్వారా ప్రభుత్వ ఖాతాకు జమ కావాలి.

## వెళ్దాం పదా... కొండగట్టు అంజన్న జయంతికి

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఇప్పటికే మూడుసార్లు జయంతి ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాలతో పాటు ఆలయంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేందుకు పరిశీలన జరిపి అధికారులు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచిం చారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో మూడు రోజులు జరిగే జయంతి కి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ ఎత్తున ఏర్పాట్లు సిద్ధం చేశారు, ఇప్పటికే తెలంగాణ నలుమూలల నుండి వేలాదిగా భక్తులు కొండగట్టుకు చేరుకొని స్వామివారి సన్నిధిలో దీక్షలు విరమణ చేపడుతుండగా, జయంతికి హనుమాన్ దీక్ష స్వాము లతోపాటు సాధారణ భక్తులు సుమారు 2 లక్షల పైగానే వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు సుమారు నాలుగు లక్షలు లడ్డూలను సిద్ధం చేశారు, అయితే 11,21,41 రోజుల దీక్షలు చేపట్టిన హనుమాన్ భక్తులు తమ మాల విరమణ కొండగట్టుకు వస్తున్న తరుణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు, జయంతి ఏర్పాట్లలో భాగంగా దొంగల మర్రి, దిగువ స్టేజీ, పై జంక్షన్‌ల వద్ద స్వాగత తోరణాలను, ఘాట్ రోడ్డు మార్గంలో భక్తులకు అందుబాటులో చలివేంద్రాలు, బొజ్జ పోతన్న ఆలయం వద్ద వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశారు, అంతే కాకుండా ఆలయంలో ఇప్పుడున్న కెమెరాలకు అదనంగా 68 చోట్ల సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ తోపాటు అవుట్ పోస్ట్ వద్ద నిఘా తో పాటు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేశారు,దీక్ష ల విరమణకు వచ్చే స్వాముల తో పాటు సాధారణ భక్తుల రద్దీ కూడా ఉండే అవకాశం ఉన్నందున ఇందుకోసం పటిష్టమైన క్యూ లైన్లు భారీ కేడింగ్ ఏర్పాట్లు చేశారు, ఆలయ పరిసరాలలో చలువ పందిళ్లను ఏర్పాటు చేస్తున్న ప్పటికీ ఒకవైపు కోతుల సమస్యతో పాటు, సోమవారం రాత్రి అకాల వర్షం వల్ల ఏర్పాట్లకు ఆటంకం కలగ గా మంగళవారం రాత్రి వరకు కూడా ఆలయంలో వివిధ ఏర్పాట్ల పనులు కొనసాగుతున్నాయి, దేవస్థానం గోపురం ఇతర ప్రాధాన్యత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన లైటింగ్ కోతులు ధ్వంసం చేయడంతో వాటిని సరి చేస్తున్నారు. ఇదిలా ఉండగా భక్తులకు అత్యవసర సేవలందించేందుకు వైద్య సిబ్బందితో శిబిరాలను ఏర్పాటు చేశారు, దీక్ష స్వాముల కు మాల విరమణ కేంద్రం, స్వామివారి దర్శనం, తలనీలాలు, లడ్డు ప్రసాదాల కౌంటర్లకు ప్రత్యేకించి క్యూ లైన్లు,భారీ కేట్లను ఏర్పాటు చేశారు.





### ఆలయంలో 3 వరకు ఆర్జిత సేవలు నిలిపివేత

జయంతి మూలంగా కొండగట్టు అంజన్న ఆలయంలో ఈనెల 1 నుండి 3 వరకు వివిధ ఆర్జిత సేవలను నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నా రు, తిరిగి ఈనెల4 నుండి యధావిధిగా ఆలయంలో భక్తులకు ఆర్జిత సేవలు కొనసాగుతాయని తెలిపారు.

### 900 మంది పోలీసులతో భారీ బందోబస్తు

జయంతి ఉత్సవాలకు ఈసారి గతంలో లేని విధంగా భారీ సంఖ్యలో 900 మంది పోలీసులతో బందో బస్తు ఏర్పాట్లను చేశారు, ఈ మేరకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో 5గురు డిఎస్పీలు 22మంది సిఐలు, 61మంది ఎస్ఐలుతో పాటు మరో 800 మంది పోలీసు బలగాలను వినియోగిస్తున్నారు.

### మాల విరమణ మండపానికి చేరుకున్న ఉత్సవమూర్తులు

చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తులను అర్చకుల ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష మాల విరమణ కేంద్రానికి తరలించారు, అంతేకాకుండా ఆలయంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు,



## నగరపాలక బడ్జెట్‌కు గ్రీన్ సిగ్నల్

### రూ.312.42 కోట్లకు ఏకగ్రీవ ఆమోదం
### నగర అభివృద్ధికి పెద్దపీట
### ఆహా ఏమి ఆ వైభోగం..!

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరపాలక సంస్థ 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం మేయర్ కోలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమైన సమావేశం జాతీయ గీతంతో ముగిసింది.

### వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత

రూ.312.42 కోట్ల బడ్జెట్‌కు,11 ఎజెండా అంశాలకు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పారిశుద్ధ్యం,త్రాగునీరు, ఉద్యోగుల జీతాలు,రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇచ్చారు. మొత్తం నిధుల్లో మూడో వంతు విలీన గ్రామాలు, మురికివాడలు, బలహీన వర్గాల ప్రాంతాల అభివృద్ధికి కేటాయించినట్లు తెలుస్తోంది.

### జీరో అవర్‌లో సమస్యల వెల్లువ

సభలో సభ్యులు వారి డివిజన్లలో త్రాగునీటి సమస్యలు, లీకేజీలు, రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, ప్లాస్టిక్ నియంత్రణ, వీధి కుక్కలు, ఎన్‌క్రోచ్‌మెంట్ అంశాలను ప్రస్తావించారు. అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

### అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు

మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి డివిజన్‌కు రూ.10 లక్షలు చొప్పున రూ.6.60 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. పారిశుధ్య నిర్వహణకు అదనపు వాహనాలు, వీధి దీపాల ఏర్పాటు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. పన్నుల వసూళ్లను కట్టుదిట్టం చేసి, కేంద్రరాష్ట్ర నిధులు సాధించి నగర అభివృద్ధిని వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు.

### ఆహా వైభోగం

బడ్జెట్ ఆమోదం ఒకెత్తయితే, ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన "రాజభోజనం" ఇప్పుడు నగరంలో చర్చనీయాంశమైంది. 300 వందల మందికి సరిపడా భోజనాలు ఏర్పాట్ల ఖర్చు దాదాపు 2 లక్షల వరకు అయినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అందులో కేవలం ఐస్ క్రీమ్,లడ్డుల ఖర్చు 16000 రూపాయలు అయినట్లు సమాచారం.ప్లేటు భోజనం వెయ్యి రూపాయలైనా పర్వాలేదు కాని నభూతో అనేలా భోజనాలు ఉండాలని కొందరు సభ్యులు ముందురోజే అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు గుసగుసలు వినబడుతున్నాయి. ఏది ఏమైనా ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబం చేసే పెళ్లి ఖర్చు ఒక్కరోజు సర్వసభ్య సమావేశానికి కావడం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఇసుక వే బిల్లులో భారీ గోల్‌మాల్...

### అధికారుల కక్కుర్తి.. ప్రభుత్వ ఖజానాకు గండి!
### డిజిటల్ దోపిడీ.. యూపీఐ వేదికగా ఇసుక అవినీతి..
### బయట వ్యక్తులకు డీడీల విక్రయం!
### రెవెన్యూ పెద్దల కనుసన్నల్లోనే అక్రమ దందా..
### బట్టబయలైన ఇసుక భాగోతం!
### సర్కారు ఇసుక.. ప్రైవేటు జేబుల్లోకి పైసలు...
### వే బిల్లుల వెనుక భారీ నెట్‌వర్క్

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త :** ఉచిత ఇసుక లేదా నిర్ణీత ధరల విధానాన్ని అమలు చేయాల్సిన అధికారులు..తమ జేబులు నింపుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ముఖ్యంగా ఇసుక రవాణాకు అత్యంత కీలకమైన 'వే బిల్లుల జారీలో అక్రమాలు అంబరాన్నంటాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగాల్సి న ప్రక్రియను పక్కనపెట్టి.ఒక మాఫియా తరహాలో ఈ దందాను నడిపిస్తున్నారు.నిజానికి డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి )లు అధికారికంగా బ్యాంకుల ద్వారా ప్రభుత్వ ఖాతాకు జమ కావాలి. కానీ,ఇక్కడ సీన్ రివర్స్ అయింది.సంబంధిత శాఖకు చెందిన కొందరు అధికారులు డీడీలను నేరుగా బయట వ్యక్తులకు విక్రయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.బయట వ్యక్తికి డీడీలను అప్పగించి,ఆపై వచ్చిన లాభాల్లో వాటాలు పంచుకొని సహకరిస్తున్న బయట వ్యక్తికి కమిషన్ ఇస్తున్నట్లు సమాచారం. గతంలో అవినీతి అంటే రహస్యంగా జరిగేది. కానీ ఇప్పుడు అంతా డిజిటల్ మయం.ఇసుక అక్రమాలకు సహకరించినందుకు గానూ అధికారులు భారీగా యూపీఐ (ఫోనెప్, గూగుల్ పే ) ద్వారా ముడుపులు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కింది స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికారుల వరకు ఈ వాటాల పంపిణీ పక్కాగా జరుగుతోందని, ఇందుకోసం బినామీల ఖాతాలను వాడుతు న్నారని సమాచారం.అలాగే రెవెన్యూ శాఖలోని ముఖ్య అధికారి మండలంలోని రెండు గ్రామాల నుండి సక్సేషన్ ఫైల్లో ఒకరి వద్ద నుండి 70 వేల రూపాయలు, ఇంకొకరి వద్ద నుండి 40,000 వేల రూపాయల ముడుపులు తీసుకున్నట్లు సమాచారం.ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ వే బిల్లుల స్కామ్ పై సమగ్ర విచారణ జరిపితే తప్ప,ఇసుక,ధన దోపిడీకి అడ్డుకట్ట పడేలా లేదు.







## ఆకాశంలో మబ్బులు.. రైతు గుండెల్లో గుబులు

### భయపెడుతున్న అకాల వర్షాలు
### మరోవైపు తగ్గిపోతున్న భూగర్భ జలాలు
### నీరుగారుతున్న దిగుబడి ఆశలు
### జిల్లాలో 1.81 లక్షల ఎకరాల్లో వరి సాగు
### ఆందోళనలో రైతు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం రూపంలో రైతన్నను కన్నీరు పెట్టిస్తుంది. ప్రతి ఏటా అకాల వర్షాలతో పంట నష్టపోతున్న పరిహారం అందక, ప్రత్యామ్నాయ మార్గాలు చూపక పోవడంతో రైతు నష్టాల పాలవుతున్నాడు. ఈ ఖరీఫ్ సీజన్లో కూడా అకాల వర్షాలు రైతును ఆందోళనకు గురి చేస్తున్నాయి. సోమవారం నుండి ఆకాశంలో నెలకొన్న వాతావరణ మార్పులతో రైతుల్లో గుబులు మొదలైంది. మంగళవారం తెల్లవారుజామున పలుచోట్ల చిరుజల్లులు పడడంతో రైతు ఆందోళనకు గురయ్యారు. అదేవిధంగా పంట చేతికొచ్చే సమయంలో వరి పంటను వెంటాడుతున్న తెగుళ్ల దిగాలుపరుస్తోంది. మరోవైపు అకాల వర్షాలు గుబులు పుట్టిస్తున్నాయి. ఎండలు ముదురుతుండడంతో బోరుబావుల్లో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులపై ముప్పేట దాడిలాగా మారడంతో సాగు చేసిన వరి పంట చేతికి వస్తుందో రాదోననే ఆందోళనలో ఉన్నారు. జిల్లా లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమై, ధాన్యం సైతం కొన్ని కేంద్రాల్లోకి తీసుకువచ్చారు. రెండు రోజులుగా వాతావరణంలో మార్పులతో చిరుజల్లులు కురుస్తుండగా ధాన్యం తడిసి ముద్దయితది అనే ఆందోళనలో రైతులు ఉన్నారు.

### జిల్లాలో యాసంగి పంట సాగు

జిల్లాలో 189 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. 1.81 లక్షల ఎకరాల్లో ప్రధానంగా వరి సాగు చేయగా, మొక్కజొన్న 4308 ఎకరాలు, నువ్వులు 288 ఎకరాలు, పొద్దుతిరుగుడు 1,400 ఎకరాలు, కందులు 350 ఎకరాలు, వేరుశనగ 23 ఎకరాలు, పెసర 7ఎకరాలు, ఇతర పంటలు 763 ఎకరాల్లో సాగు చేశారు. కోనరావుపేట మండలంలో 19.350 ఎకరాల్లో పలు పంటలు సాగు చేయగా, 19.200 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ఇప్పటికే జిల్లాలో 70 శాతంపైగా వరి పంట కోత దశకు వచ్చింది. ఈ పరిస్థితుల్లో ప్రకృతిలో మార్పులతో ఆందోళన చెందుతున్నారు.

### ఎండుతున్న వరి పంట..

జిల్లాలో యాసంగిలో 1.89 లక్షల ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగు చేయగా, ఇందులో ప్రధానంగా 1.81 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు.ఈసారి ఎండలు మార్చి మాసంలోనే తీవ్రత చూపడంతో భూగర్భ జలాలు వేగంగా పడి పోతున్నాయి. జిల్లాలో 80,388 బోరు బావులు ఉండగా, సగానికి పైగా బోరు బావుల్లో భూగర్భ జలాలు తగ్గిపోయాయి. వరి పంటకు నీళ్ల అందని పరిస్థితుల్లో కొన్ని చోట్ల పంట ఎండిపోయింది. రైతులు పశువులకు మేతగా పొలాలు వదిలివేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పంట దిగుబడి పడిపోవడమే కాకుండా ఏప్రిల్, మే మాసంలో చివరి దశ లో చేతికి వచ్చే పంట చేజారిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

### వడగళ్ల బీభత్స భయం

ఎండుతున్న పంటలు, తెగుళ్లతో దిగుబడిపోయి ఆందోళన చెందుతున్న రైతును వడగళ్ల బీభత్సం భయాన్ని నింపుతోంది. గాలి వాన, వడగళ్ల వర్షాలు మొదలు కావడంతో జిల్లాలో రైతులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజుల క్రితం కురిసిన అకాల వర్షంతో దాదాపు జిల్లాలో 200 ఎకరాలపైగా పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనాకు వచ్చారు. అందులో ఎక్కువ భాగం చందుర్తి, ఎల్లారెడ్డిపేట మండలాల్లో వరి పంట నష్టపోయింది. తిరిగి ఆకాశంలో మబ్బులు కనిపించడంతో రైతులు గుబు లు గుబులుగా కనిపిస్తున్నారు. కేంద్రాలకు తీసుకువచ్చిన వరి ధాన్యంపై కవర్లు కప్పి వర్షం దాటికి తట్టుకునేలా రైతులు ముందస్తు చర్యలు చేపట్టారు. కోతల దశలో అకాల వర్షాలు పంటలను ధ్వంసం తీసుకుందని భయంలో రైతులు బతుకుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా పెట్టుకున్న హరీష్‌రావు

## -ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే హరీష్ రావు పనిగా పెట్టుకున్నారని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు విమర్శించారు. మంగళవారం తెలంగాణ అసెంబ్లీ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ హరీష్ రావు నోట ప్రతి రోజు అబద్ధాలే వస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీలో అత్యధిక సమయం బీఆరఎస్ ఎమ్మెల్యేలకే ఇచ్చినప్పటికీ తమ గొంతు నొక్కారని హరీష్ రావు విమర్శించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీ రికార్డుల ప్రకారం హరీష్ రావు 4 గంటల 16 నిమిషాలు, కేటీఆర్ 1 గంట 44 నిమిషాలు మాట్లాడారని వివరించారు. కాంగ్రెస్ మంత్రులు, సీఎం కంటే మూడు గంటలు వీరే ఎక్కువగా మాట్లాడినట్టు రికార్డులు చెబుతున్నాయని వెల్లడించారు. ప్రతి ఎన్నికల్లో ఓటమితోనైనా బీఆరఎస్ నాయకత్వానికి జ్ఞానోదయం కావడంలేదని ఎద్దేవా చేశారు. అన్ని పద్దులపై సమగ్ర చర్చ జరిగిన తర్వాత వాకౌట్ చేయడం ఆ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని చెప్పారు. మైనింగ్ అక్రమాలపై సీబీ సీఐడీ విచారణకు ముఖ్యమంత్రి సిద్ధమని ప్రకటించినా బీఆరఎస్ నేతలు ఎందుకు అంగీకరించడం లేదని ప్రశ్నించారు. గతంలో దళితుడైన భట్టి విక్రమార్కకు ప్రతిపక్ష నేత హోదా దక్కకుండా ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని, ఇప్పుడు స్పీకర్ దళితుడు అయినందుకే అసెంబ్లీ సమావేశాలను రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల ధ్యాస కంటే అక్రమార్జన కోసమే హరీష్ రావు, కేటీఆర్ ప్రాకులాడుతున్నారని విజయ రమణారావు స్పష్టం చేశారు.

# మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ టెక్నికల్ కాన్ఫరెన్స్



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఐసీఈఎండిటి 2కే26 పేరుతో రెండు రోజుల అంతర్జాతీయ టెక్నికల్ కాన్ఫరెన్స్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జేఎన్‌టీయూ కంప్యూటర్ విభాగాధిపతి డాక్టర్ బి. సతీష్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్, డైరెక్టర్ నవత మాట్లాడుతూ, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఈ వేదికను కల్పించినట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు తమ వినూత్న అంశాలను ప్రదర్శించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ముఖ్య అతిథి డాక్టర్ బి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు వినూత్న ఆలోచనలు చేస్తేనే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని, నవ సమాజ నిర్మాణంలో యువ ఇంజనీర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నంబిసన్ కూడా హాజరైన ఈ సదస్సులో దేశవ్యాప్తంగా వచ్చిన 200లకు పైగా పరిశోధన పత్రాలను అంతర్జాతీయ జర్నల్స్‌లో మరియు ఐఎస్బీఎన్ బుక్ చాప్టర్లుగా ప్రచురించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గాజుల కిషోర్ కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ పాడాల పవన్, విభాగాధిపతులు డాక్టర్ కొంతం శ్రీధర్, డాక్టర్ అడిచెర్ల రమేష్, తోట రమేష్, వంశీరాజ్, రవి, సవిత, సదానందం, సంతోష్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, జయంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు..

## -పరిస్థితి విషమం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మైదంబండ గ్రామ మూల మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి తలకు తీవ్ర గాయమైంది. పెద్దపల్లి మండలం సందపల్లి గ్రామానికి చెందిన గొడుగు సతీష్ ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో గల ఆయన బంధువుల ఇంటికి టిజి 22బి 1866 నెంబర్ గల తన ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో వాహనం అదుపు తప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడంతో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో సతీష్ తలకు తీవ్రమైన గాయం కాగా, సమాచారం అందుకున్న ముత్తారం ఎస్.ఐ ఎన్.రవికుమార్ 108 ద్వారా పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు సతీష్ పరిస్థితి విషమం ఉందని తెలపడంతో అక్కడి నుంచి కరీంనగర్‌కు పంపారు

# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ స్థానిక ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన గంగు ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రిలో చేరగా, ఎమ్మెల్యే ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం, జాబితాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ గౌడ్ కాలుకు ఆపరేషన్ జరగడంతో, ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భూమి ఆన్ లైన్ చేయిస్తానని డబ్బులు తీసుకున్న వ్యక్తిపై కేసు నమోదు

చందుర్తి ప్రభాతవార్త:

వ్యవసాయ భూమిని ఆన్ లైన్ చేయిస్తాననిచెప్పిన డబ్బులు తీసుకున్న చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికిచెందిన గుంటి మల్లేశంపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి పోలీసులుతెలిపారు. వివరాల్లోకి వెళ్లితే .... చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లెగ్రామానికి చెందిన బొల్లు శ్రీనివాస్ అనే వ్యక్తి ఎన్గల్ గ్రామశివారులోని జోగాపూర్ రెవిన్యూ పరిధిలో గల 292 సర్వే నెంబర్‌లోగల భూమి కలదని తెలిపారు. ఎకరాకు రూ.12లక్షలకుకొనుగోలు చేశాను. ఆనంతరం ఈ భూమి అసైన్మెంటు ల్యాండ్‌ఉందని, దానిని తొలగించేందుకు రూ.లక్ష ఇస్తే భూమినిఅసైన్మెంట్ ను తొలగించి పాసు బుక్ ఇప్పిస్తానంటే రూ.60వేలను గ్రామస్థులైనా బొజ్జ బాలరాజు, , సీతా తిరుపతి అను వారి సమక్షంలోఇచ్చానని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మా మామ బొజ్జ మల్లయ్య మల్లయకు చెందిన రెండెకరాల భూమిని, మా పెన్దాన్న కుమారుడు బొల్లు రాములు కు చెందిన మూడ ెకరాల భూమిఇదే మండలంలోని తిమ్మాపూర్ రెవిన్యూ పరిధిలో గ137/23/2/1 భూమికి పట్టేదారు పాసు పుస్తకాలను ఇప్పిస్తాననిచెప్పి రూ.2లక్షలు తీసుకున్నాడని, ఇప్పుడు అడిగితే తమనేబెదిరిస్తున్నాడని బొల్లు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు గుంటి మల్లేశంపైకేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నేత్రదాత మొండయ్య సంస్మరణ సభ

ఓదెల,ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రానికి చెందిన గడిగొప్పుల మొండయ్య అనారోగ్యంతో మరణించగా గడిగోప్పుల నరేష్ నేత్రదానంపై అవగాహన కల్పించగా వారి కుటుంబ సభ్యులు స్పందించడంతో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో, కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించారు. నేత్రదాత గడిగొప్పుల మొండయ్య సంస్మరణ సభను వారి కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి స్వగృహంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించి. జ్ఞాపికను ముఖ్య అతిథి గ్రామ సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులు భార్య మల్లక్క కుమారులు రాకేష్ గణేష్ లకు అందజేశారు ఈ కార్యక్రమంలో. క్యాతం.మల్లేశం, మేర్గుసారంగం. క్యాతం వెంకటేశ్వర్లు.అల్లం.సతీష్ బాలసాని సంతోష్ నేత్రదాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపారు

# నేరాలు-దారుణాలు

## హత్యా నేరంలో 15 మందికి జీవిత ఖైదు

కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:

చెరువులలో చాపలు పట్టుకునే విషయంలో ఒకే గ్రామానికి చెందిన తెనుగు కులస్తుల మధ్య కక్ష చివరికి ఒకరి హత్యకు కారణం అయిన సంఘటనలో నిందితులుగా ఉన్న 15 మందికి జీవిత ఖైదీతో పాటు 1500 రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్ మంగళవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామానికి చెందిన తెనుగు కులస్తులు రెండు వర్గాలుగా ఉన్నారు. ఒక వర్గం బొజ్జ, మరొక వర్గం మ్యాకల గా ఇంటిపేరుతో ఉన్నారు. మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడుగా ఉన్న బొజ్జ తిరుపతి( 48 )బొజ్జ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చాపలు పట్టుకునే విషయంలో ఈ రెండు వర్గాల మధ్య గొడవలు జరుగుతూ కేసులు కూడా నమోదయ్యాయి. వీరి పరిధిలో రాజసముద్రం, అప్పనపల్లి చెరువులు ఉన్నాయి. సంఘంలో సభ్యత్వం ఉన్నవారే చేపలు పట్టుకునేందుకు హైకోర్టు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుండి తిరుపతి అనుమతులు తీసుకున్నాడు. దాంతో సభ్యత్వం లేకుండా ఉన్న మ్యాకల వర్గం వారు తిరుపతిపై కక్ష పెంచుకొని అతన్ని చంపాలని పథకం పన్నారు. అప్పనపల్లి చెరువులో నీరు తగ్గుతునడంతో చేపలకు ప్రమాదం ఏర్పడుతున్నదని తిరుపతి చెరువు పక్కనున్న ప్రతాపరెడ్డి బావి నుండి నీటిని చెరువులోకి వదలాలని అనుకున్నాడు. అందులో భాగంగా 2019 ఏప్రిల్ 19న సాయంత్రం బొజ్జ తిరుపతి బొజ్జ వీరేశం, బొజ్జ లచ్చపోచయ్యల తో కలిసి ప్రతాపరెడ్డి భావి వద్ద నుండి పైపులైను వేసేందుకు వెల్లాడు. ఈ విషయం తెలిసిన మేకల వర్గం కు చెందిన మ్యాకల ధర్మరాజు (60), మ్యాకల రాములు (56), మ్యాకల పోచయ్య (42), మ్యాకల కొమురయ్య (58), మ్యాకల ఆంజనేయులు( 36), మ్యా కల వెంకటేశం( 50), మ్యా కల నవీన్ (35), మ్యాకల ప్రవీణ్ (38), మ్యాకల శ్రీనివాస్(34)తండ్రి కొమురయ్య, మ్యాకల శ్రీనివాస్ (27) తండ్రి రాములు, మ్యాకల సంపత్ (27 ), మ్యాకల లచ్చయ్య (50), మ్యాకల సత్తయ్య (40), మ్యాకల శ్రీనివాస్ (29) తండ్రి వెంకటేశం,మ్యా కల వెంకటరాజం (60) లతో పాటు మైనర్ బాలుడు(16)లు బొజ్జ తిరుపతిపై రాళ్లతో దాడి చేసి కండువాను మెడకు చుట్టి హత్య చేశారు. ఈ సంఘటనపై బొజ్జ సమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు 16 మందిపై హత్య కేసు నమోదు చేయగా అప్పటి సీఐ కె శశిధర్ రెడ్డి దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను సీఎంఎస్ ఏఎస్ఐ సత్తయ్య,సిడిఓ రాజేందర్ లు కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్ సాక్షులను విచారించి వాదించారు. సాక్షాధారాలు పరిశీలించిన జడ్జి 15 మంది నిందితులకు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మరో నిందితుడు బాల నేరస్థుడు కావడంతో అతనిపై కేసు జువైనల్ కోర్టులో విచారణలో ఉంది.

# లేగ దూడపై హైనా దాడి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



లేగ దూడపై హైనా దాడి చేసిన సంఘటన తిమ్మాపూర్ మండలం నేదునూరు గ్రామంలో చోటుచేసుకుంది. నేదునూరు గ్రామానికి చెందిన కవ్వంపల్లి రవి ఆవుతోపాటు లేగ దూడను రోజు మాదిరిలాగే తన పొలం దగ్గర కట్టివేసి ఇంటికి వచ్చాడు. ఉదయం వెళ్లి చూడగా సోమవారం రాత్రి లేగ దూడపై జంతువు దాడి చేసి చంపి వేయడంతో వెంటనే రవి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలానికి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శేఖర్ చేరుకొని దాడి చేసిన జంతువులు హైనాగా గుర్తించారు. రాత్రి వేలల్లో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ ఆఫీసర్ సూచిం చారు. లక్ష్మీదేవి పల్లి, గ్రామ ఉపసర్పంచ్ జగన్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీదే విపల్లి, నేదునూర్ గ్రామాలలో పశువులపై గుర్తుతెలియని జంతువులు దాడి చేసిన సంఘటనలు తరచు జరుగుతున్నాయని ప్రజలు,రైతులు భయాం దోళనకు గురవుతున్నారని ఫారెస్ట్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

# ఈ నెల 2న శ్రీ హనుమ జయంతి ఉత్సవం

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో ఈ నెల 2న శ్రీ హనుమన జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఈవో రమాదేవి తెలిపారు. రాజన్న ఆలయంలో ఏకాంతంగా, భీమేశ్వర ఆలయంలో, అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టనున్నట్లు తెలిపారు. భీమన్న ఆలయంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో స్వామివారికి శ్రీ మన్యుసూక్తం-పంచసూక్తం-దశ శాంతి వేదమంత్రాలతో మహాభిషేకం, అనంతరం చందన లేపనము చేసి అష్టోత్తర శతనామార్చన చేసి, తదనంతరం అన్ని అనుబంధ దేవాలయాల్లో ఆంజనేయ స్వామివారి మూర్తులకు చందన లేపనము, అర్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం

**కథలాపూర్ ప్రభాతవార్త**



సోమవారం వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మండల ప్రశిక్షణ మహా అభియాన్ 2026 సందర్భంగా 24 గంటల శిక్షణ శిబిరం. మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ ఒక క్రమశిక్షణ గల, సిద్ధాంతపరమైన పార్టీ అని తెలిపారు. ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి ప్రత్యేకత దాని బలమైన సిద్ధాంతాలు, దేశభక్తి భావన, సేవా దృక్పథం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో పెట్టుకుని పనిచేయాలని సూచించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి అంత్యోదయ సిద్ధాంతం !!సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలి అన్న భావన ప్రతి కార్యకర్తకు మార్గదర్శకమని అన్నారు. అదే భావంతో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణే పార్టీ బలమని, ఒక కార్యకర్త తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ. దేశ ప్రయోజనాలను ముందుంచాలని తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తేనే బిజెపి మరింత బలపడుతుందని అన్నారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు కార్యకర్తలకు పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. ప్రతి కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలని కోరారు. మండల స్థాయి నుండి బూత్ స్థాయి వరకు క్రమబద్ధమైన వ్యవస్థను నిర్మించి పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో బిజెపి ఘన విజయాలు సాధించడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తలు మాజీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు .పాల్గొన్న ప్రతి కార్యకర్త ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షి ంచారు. ఈ సమావేశంలో కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి, ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, సీనియర్ నాయకులు బద్రి సత్యం, గాందారి శ్రీనివాస్, పిడుగు ఆనంద్ రెడ్డి, కంటే రాజాం, అందే రాజాం. బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంఛార్జ్, సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు




## మహిళా ప్రయాణికులకు సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల బస్టాండ్ లో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో మహిళా ప్రయాణికులను మంగళవారం ఘనంగా సన్మానించారు. మహాలక్ష్మి  ్మ పథకం ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 10,000 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళా మణులందరికీ శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమం చేపట్టినట్లు మేనేజర్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కమిషర్ రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంతగంగాధర్ హాజరు కాగా డిపో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మహాలక్ష్మి  ్మ పథకం గురించి వివరించగా, రెగ్యులర్ గా ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులను శాలువాలతో సత్కరించి బహుమతులను అందజేశారు. జరిగింది. కార్యక్రమంలో మహిళా ప్రయాణికులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న గ్రామసభలు నిర్వహించాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



ఏప్రిల్ 2వ తేదీన మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించాలని ఎంపీడీవో వోదెల రామకృష్ణ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గ్రామసభల ముఖ్య లక్ష్యాలను వివరించారు. పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై చర్చించడం, లబ్ధిదారుల అభిప్రాయాలను స్వీకరించడం ఎంతో ముఖ్యమని, ప్రగతి ప్రణాళిక రూపకల్పన కోసం గ్రామస్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడం, పారదర్శకత, జవాబుదారితనాన్ని నిర్ధారించడం గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పరిశుభ్రత, పారిశుధ్య సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, ఇప్పటికే సాధించిన విజయాలను ప్రజల ముందుంచి అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తి సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీవో రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అకాల వర్షంకు దెబ్బతిన్న పంటలు భీమారం మండలంలో రైతులకు భారీ నష్టం

**భీమారం, ప్రభాతవార్త :**

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో అకాల వర్షం కారణంగా రైతులకు తీవ్ర నష్టం సంభవించింది. ఇప్పటికే కోతకు సిద్ధంగా ఉన్న వరి, నువ్వుల పంటలు పూర్తిగా నేలపాలు కావడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. అలాగే మామిడి తోటల్లో కూడా కాయలు రాలిపోవడంతో రైతులు ద్విగుణీకృత నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భీమారం వ్యవసాయ అధికారిణి కీర్తి కుమారి, క్లస్టర్ ఏఈఓ సురేందర్ నాయక్ పంటలను పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని, రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ పర్యటనలో వల్లంపల్లి సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు గోపిడి మహిపాల్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజారెడ్డి, జలంధర్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు ఇటీవలే రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సహకరించాల్సిందిగా కృష్ణారావు నరేందర్ రెడ్డి ని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు కృష్ణారావు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డా. వై. అనూప్ రావు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కోరుట్ల కు చెందిన డాక్టర్ వై. అనూప్ రావు ను తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా నియామకమైన అనూప్ రావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు. ప్రజల సమస్యలతో పాటు ప్రతి బిజెపి కార్యకర్తకు ఏ సమస్య వచ్చిన తన వెంట ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఇట్టి నియామకానికి సహకరించిన ఇందూరు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం పట్టణంలోని బిజెపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అనూప్ రావులను ఘనంగా సన్మానించారు. ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ  ్మనారాయణ, కౌన్సిలర్లు తిరుమల వాసు, రుద్ర సుజాత, కలాల రాధ సాయిచందు, గూగులోతు శ్రీకాంత్, కోరుట మండల ప్రెసిడెంట్ పంచరి విజయ్, కోరుట్ల టౌన్ సెక్రెటరీ రాజేందర్, సాగర్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ లింగారెడ్డి, సుధావేణి మహేష్, గిన్నెల శ్రీకాంత్, బేక్కం అశోక్, మ్యాకల గణేష్, తులసి కృష్ణ, మాడవేణి నరేష్, పెండెం గణేష్, రాగంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.



## పరిమళించిన మానవత్వంబాధిత కుటుంబానికి అండగా కట్లకుంట

**మేడిపల్లి, ప్రభాతవార్త:**

మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన నేతి మారుతి కరెంట్ షాక్ కారణంగా దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామం మొత్తం విషాదంలో మునిగిపోయింది. కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోవడం వల్ల అతని భార్య, ముగ్గురు పిల్లలు తీవ్ర వేదనలో ఉన్నారు. ఈ క్లిష్ట సమయంలో కట్లకుంట గ్రామ ప్రజలు చూపించిన మానవత్వం అందరినీ కదిలించింది. "మనిషికి మనిషి తోడుగా ఉంటేనే జీవితం అందంగా ఉంటుంది" అనే మాటను గ్రామస్తులు కార్యరూపంలో చూపించారు. గ్రామం మొత్తం ఒక్కటై, బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచింది. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు గ్రామంలోని పలు వర్గాలు ముందుకు వచ్చాయి. ఈ సందర్భంగా కట్లకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూ.10వేల 700, కట్లకుంట ప్రాథమిక పాఠశాల రూ.5వేలు, బిఆర్ఎస్ నాయకులు ఖ్యాతం సత్తిరెడ్డి రూ. 2వేలు, సురేందర్ రావు రూ. 2వేలు, వల్లంపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రవి రూ. 2వేలు, కట్లకుంట గ్రామ మాజీ ఎంపిటిసి పన్నాల లావణ్య-రాజేశ్వర్ రెడ్డి దంపతులు రూ. 2వేల చొప్పున సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పన్నాల రాజేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమ సాగర్, ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రమోద్, ఉపాధ్యాయులు వైకుంఠం, రాజశేఖర్, సంతోష్, గోపీకృష్ణ, హిమమ్, శాంత, మాధురి, బిఆర్ఎస్ నాయకులు మూగల నరేందర్, దార రవి, నూతిపెల్లి నరేష్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 31, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆర్ టి సి మంచిర్యాల డిపో మేనేజర్, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనితలతో కలిసి ఎ పి ఎం లు, డి పి ఎం లు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని, తద్వారా ఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని, తద్వారా



ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేలమంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులను మహిళల పేరిట జారీచేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందే దిశగా బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలులతో నేలమట్టమైన పంటలు

**-ఆందోళనలో రైతులు**

**సుల్తానాబాద్ (కాల్వ శ్రీరాంపూర్) ప్రభాతవార్త:**



నిన్న రాత్రి వీచిన బలమైన ఈదురుగాలులు, గాలి ధూమారం ప్రభావంతో మండలంలోని మల్యాల, జగ్గయ్యపల్లి, వెన్నంపల్లి తదితర గ్రామాల్లో మొక్కజొన్న, వరి పంటలు విస్తృతంగా నేలమట్టమయ్యాయి. వందల ఎకరాల్లో సాగు చేసిన పంటలు దెబ్బతిని రైతులకు భారీ నష్టం వాటిల్లింది. కోత దశలో ఉన్న పంటలు ఒక్కసారిగా కూలిపోవడంతో దిగుబడి తీవ్రంగా తగ్గే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు పెట్టి పెంచిన పంటలు క్షణాల్లో నష్టపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అప్పుల భారంతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న తమకు ఈ నష్టం మరింత భారంగా మారిందని రైతులు వాపోతున్నారు. మంగళవారం ఉదయం అధికారులు,( ప్రజా ప్రతినిధులు పంటలను పరిశీలించి నష్టం అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన సుల్తానాబాద్ బార్ అసోసియేషన్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, సీనియర్ సివిల్ జడ్జి భవాని, పోక్సో కోర్టు న్యాయమూర్తి స్వప్న రాణి, జూనియర్ సివిల్ జడ్జి మంజుల, సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ లను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను బహుకరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, సంయుక్త కార్యదర్శి గుడ్ల వెంకటేష్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వడాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి లు ఉన్నారు.

# పెద్దకల్వల గ్రామంలో జనాభా గణన సర్వే ట్రయల్ రన్ నిర్వహణ

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**

పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో జనాభా గణన (సెన్సస్) సర్వే ట్రయల్ రన్ నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రేడ్ పంచాయతీ కార్యదర్శి పాల్గొని సర్వే తీరును పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా గ్రామంలోని కుటుంబాల వివరాల సేకరణ, సాంకేతిక అంశాల పరిశీలనపై అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకల్వల గ్రామ సర్పంచ్ నర్ర కనకమ్మ పోలురాజు, ఉప సర్పంచ్ పర్స లక్ష్మీ శంకర్ పాల్గొని అధికారులకు సహకరించారు. జనాభా



గణన అనేది ప్రభుత్వ పథకాల అమలుకు మరియు అభివృద్ధి ప్రణాళికలకు అత్యంత కీలకమని, గ్రామస్తులందరూ అధికారులకు సరైన సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పాలిట దేవుళ్లుగా నిలుస్తున్న పెద్దపల్లి ప్రభుత్వ వైద్యులు

**-రాగినేడు గ్రామ సర్పంచ్ సోమకుమార్**

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పేద ప్రజల పాలిట దేవుళ్లుగా నిలుస్తున్నారని రాగినేడు గ్రామ సర్పంచ్ సోమకుమార్ కొనియాడారు. మంగళవారం పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మరియు వారి వైద్య బృందాన్ని సర్పంచ్ సోమకుమార్ ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందిస్తూ, ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంచుతున్నారని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలు ఖర్చయ్యే హెర్నియా, గాల్ బ్లాడర్ స్టోన్స్ (పిత్తాశయ రాళ్లు) వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత విజయ



వంతంగా నిర్వహిస్తూ, జిల్లాలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా డాక్టర్ శ్రీధర్ మరియు సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్ నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి ఉపసర్పంచ్ శేఖర్, కాంగ్రెస్ నాయకులు పరమేష్, గుమ్మడి విజయ్, సోమచంద్రయ్య, మరియు గ్రామస్తులు చింతపండు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. వైద్య సేవల్లో అంకితభావంతో పనిచేస్తున్న వైద్య బృందాన్ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో సేవలందించాలని ఆకాంక్షించారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**చందుర్తి ప్రభాతవార్త:**



సోమవారం రాత్రి చందుర్తి మండలంలో కురిసిన అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య ప్రభుత్వాన్ని కోరారు, ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భూపతికి రైతులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ సోమవారం రాత్రి చందుర్తి మండలం లో చందుర్తి, రామన్న పేట, తిమ్మాపూర్, మల్యాల,ఆశీ రెడ్డి పల్లె గ్రామాల్లో కురిసిన అకాల వర్షంతో రైతుల వరి పంటలు దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతులకు పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు, ఈ కార్యక్రమంలో రైతులు రాజు, రవీందర్ రెడ్డి, లింగంపల్లి రాజేందర్., హరిబాబు. రాజేశం. లక్కర్సు మహేష్. మర్రి రాములు. పోతరాజు తిరుపతి. దుద్దిల్ల లచ్చిరెడ్డి. బత్తుల శీను. మోత్కుపల్లి దేవయ్య,లింగంపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాజీ జడ్పీ చైర్ పర్సన్

**సారంగాపూర్ ప్రభాత వార్త:**



సారంగాపూర్ మండలం లో ని లక్ష్మి దేవి పల్లె, ధర్మానాయక్ తండా లో సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు నేలకొరిగిన బీర తోట మొక్క జొన్న, మామిడి తోట,వరి పంటలను బీ ఆరెస్ నాయకులతో కలిసి మంగళవారం మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవర్షాలకు పంట నష్టపోయి రైతులు పుట్టెడు దుఃఖంలో ఉంటే ఏ ఒక్క మంత్రి గాని ఎమ్మెల్యే గాని వచ్చి రైతులకు ధైర్యం చెప్పే వారు లేరు అని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు డబ్బులు లేవు కానీ మంత్రులు ఎమ్మెల్యేల జల్సాల కోసం ఆటల పోటీల కోసం డబ్బులు ఎక్కడివని ప్రశ్నించారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని రైతులకు అందజేయాలని అన్నారు. మొక్కజొన్న పంట దాదాపుగా 70!! దళారులకు అమ్ముకొని క్వింటాలకు 800 రూపాయలు నష్టపోయారని ఇప్పటివరకు కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి తెలు స్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్స రాలైనా కూడా ఒక్కసారి కూడా వరి ధాన్య కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించలేదు అని అన్నారు. రైతు ద్రోహిగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిపోతుందని రైతులందరూ కలిసి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షుడు తేలు రాజు రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావుసర్పంచ్ సంతోష్ నాయక్ బిఆరెస్ నాయకులు సంబరి గంగాధర్, ఒడ్నాల జగన్, బైరి మల్లేశం, ఎండబెట్ల ప్రసాద్, భాస్కర్ నాయక్, బాధినేని రవి, సుమన్ నాయక్, అత్తినేని నరేష్, అలీమ్, తిరుపతి నాయక్, రాజేష్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

### నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.





**మల్లాపూర్, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ..లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షలు అందజేస్తుందని తెలిపారు. ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ, ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అను గుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులను ఆదేశించారు. గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో అధికారులు పూర్తి చేయాలని, లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని,నిర్మాణాన్ని సకాలంలో నిర్మించు కునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు.దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహా రావు, హోసింగ్ పిడి ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో జగదీష్, సర్పంచ్ నరేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 20 నిధులు కేటాయించాలి

### డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** జమ్మికుంట మండల కేంద్రములోని బాలుర ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట జోన్ (జమ్మి కుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలు) శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం తెలంగాణ విద్యా కమీషన్ సిఫార్సులపై సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్ కార్యక్రమానికి ప్రధాన వక్తగా డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ ఇచ్చిన సిఫార్సులలో కొన్ని విద్యారంగానికి మేలు కలిగించేవి ఉన్నప్పటికీ కొన్ని విద్యారంగానికి హాని కలిగించేవిగా ఉన్నాయని, మరి కొన్ని స్పష్టమైన సూచనలను ఇవ్వలేదని అన్నారు. రాబోయే రిక్రూట్‌మెంట్లో టిచర్లను కేవలం ఐదు సంవత్సరాల కాల పరిమితికి నియమాకం చేసుకొని తర్వాత పనితీరును బట్టి కొన సాగించడం వల్ల ఉద్యోగ భద్రత లేక స్వేచ్ఛాయుత వాతావరణంలో భోదించ లేరని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్లకు పూర్తి నిధులు కేటాయించక పోతే విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయి ప్రయివేటు విద్యకు పోత్సాహంగా మారుతుందని అలాగే ప్రమోషన్లు ఇవ్వవద్దని సిఫారసు చేయడము అన్యాయమని అన్నారు. బడ్జెట్లో విద్యకు 20నిధులు కేటా యించాలని డిమాండ్ చేసారు. ముఖ్య అతిథిగా వచ్చిన నరహరి మాట్లా డుతూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అధక్షునిగా ఎ. శ్రీనివాస్ వ్యవ హరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.చక్రధర్ , జమ్మికుంట అధ్యక్షులు బి. వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి కె. సంపత్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఎస్.సంపత్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్. సదానందం హుజురాబాద్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుపతి రెడ్డి, వెంకటస్వామి, హరీష్ , వేణుగోపాల్, రాజిరెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, లహరి ,కోమల, లావణ్య పాల్గొన్నారు.

# అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని తీవ్రంగా ఖండించాలి

### విరసం జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని తీవ్రంగా ఖండించాలని విరసం జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్సు స్టాండ్ వద్ద ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని నిరసిస్తూ ఆయన అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం (సీఎల్సీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, రైతుకూలీ సంఘం (ఆర్సీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, ఏఐఎఫ్ టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీ రత్నకుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, డీఎలఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మార్వడి సుదర్శన్ మాట్లాడారు. పశ్చిమ ఆసియా ప్రాంతంలో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తూ నిరపరాధ ప్రజలపై దాడులు జరిపే అమెరికా ఇజ్రాయిల్ కూటమి చర్యలు మానవత్వానికి విఘాతమని విమర్శించారు. సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం సాగుతున్న ఈ యుద్ధాల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరిగి సామాన్యులపై భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం ఈ దాడులను ఖండించకుండా మోనం పాటించడం సామ్రాజ్యవాద శక్తులకు పరోక్ష మద్దతు ఇవ్వడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టీయూ నాయకులు కోరేపు మల్లేష్, బుద్ధుల రమేష్, పీఓడబ్ల్యూ నాయకురాలు అరికిళ్ల లలితక్క, సీపీఐ నాయకులు పెర్కా సతీష్, ఏఐఎసఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలసాని లెనిన్, కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పరపు సురేష్, తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, బీఎస్పీ నాయకులు గోపాల్ యాదవ్, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు బొంకురి లక్ష్మణ్, రాజు, ఎస్ రాజగోపాల్, డీహెచ్ పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి మల్లయ్య, అరుణోదయ నాయకులు తిర్రి బాలకృష్ణ, ట్రాన్స్ జెండర్స్ యూనియన్ నాయకులు శ్రావ్య, స్మయిలు, శ్వేత పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం

### జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పారిశుధ్య కార్మికులుగా పనిచేసిన నలుగురు పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆయురారోగ్యాలను ఎల్లప్పుడూ కాపాడే వ్యక్తులలో పాశుధ్య కార్మికులు ఒకరని, వారు ఎల్లప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ముందుంటారన్నారు. ఉద్యోగి పదవి విరమణ పొందుతున్నాడు అంటే వారు సలహాలు ఇచ్చే స్థాయిలో ఉన్నారు అని అర్థం అని అన్నారు. అలాంటి వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారికి ఎటువంటి సమస్యలు ఉన్న కులం కుశంగా తమ వద్దకు రావచ్చని వారి సలహాలు మాకు ఎంతగానో అవసరమని వారు అన్నారు. కార్మికులకు సి పీ ఎస్ వంటి సమస్యలు ఇప్పటివరకు పూర్తి చేశానని తాను ఉన్నంతవరకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ వద్దకు రావచ్చునని, ఇప్పుడున్న పాలకవర్గంకు తమ సలహాలు సూచనలు అవసరమని వారు అన్నారు అనంతరం నలుగురు పారిశుధ్య కార్మికులను సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ, మేనేజర్ రాజిరెడ్డి,ఏ ఈ వికాస్ , సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, పొనగంటి రాము, మాచర్ల రాజు, కొలుగోరి సురేష్, తూర్పాటి చందన శంకర్, పొనగంటి విష్ణు, మైస శిరీష రవి, మంద రాజేష్, దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

### హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ – సిర్సపల్లి సమీపంలో ఏర్పాటుచేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కాంగ్రెస్ కౌన్సిలర్లు సందర్శించి డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ కు పరిసర ప్రాంతాలకు వచ్చే నష్టం గురించి చర్చించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ రద్దు కోసం మొదటి తీర్మానాన్ని ప్రవేశపెట్టిన అనంతరం చైర్‌పర్సన్ కౌన్సిలర్లు డంపింగ్ యార్డ్ ను సందర్శించడం ప్రాధాన్యత కలిగించింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖాలీద్ హుస్సేన్, జునూతుల భాస్కర్, తాళ్లపల్లి రమేష్, బొరగాల మొగిలి, గోస్కుల రాజ్‌కుమార్, నాంపల్లి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సొల్లు సునీత, కోయల్ కార్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ౹ ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ లో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన,



మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు . మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ్మరాజం, సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డీఎంలు ప్రకాశరావు, శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ ఉత్తమ సేవలు అందించాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సిరిసిల్ల నూతన మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షి ంచారు. సిరిసిల్ల మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడుతూ అందరి సహకారంతో ఇటీవల ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులందరికీ అభినందనలు తెలియజేసారు. బడ్జెట్ మీటింగ్ చాలా కీలక మన్నారు. రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు,!!కరెంట్ బిల్లులు,!!రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపాలిటీకి చెందిన ఖాళీగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గదులు అద్దెకు ఇచ్చేందుకు మరోసారి టెండర్లు పిలువాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని



సూచించారు. పార్క్ లు,!!వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. కొత్త చెరువులో మరమ్మత్తు పనులు వేగంగా చేయించాలని, ప్రజలు, పిల్లలు వచ్చేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహిం చాలని, ఏబీసీ కేంద్రం వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. సిరిసిల్ల ఖ్యాతి చాటేలా రగుడు జంక్షన్ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, త్వరలోనే వినియోగంలోకి రానున్నదని వెల్లడించారు. అమృత్ పథకం కింద తాగునీటి సమస్యకు పరిష్కారం రానున్నదని వివరించారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు,!!అధికారులు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ దార్ల సందీప్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ వీడి జన జాగృతిలో కలిసిన కీలక మున్నూరు కాపు నేతలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ వీడి కీలక మున్నూరు కాపు నేతలు జన జాగృతి తీర్థం తీసుకున్నారు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన చెందిన రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ కార్యదర్శి, బిఆర్ఎస్ నాయకుడు కూర సురేష్ పటేల్ మంగళవారము రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. హైదరాబాద్ జాగృతి పార్టీ కార్యాలయంలో కండువా కప్పుకున్నారు. వీరితో పాటు ఎర్ర నరసయ్య, రంగారావు లతోపాటు పలువురు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని పార్టీ కండువా కప్పి జాగృతి అధ్యక్షురాలు సాధారణంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూర సురేష్ మాట్లాడుతూ బీసీ సామాజిక



వర్గం అభివృద్ధియే ముఖ్యంగా తెలంగాణ జాగృతి లో చేరినట్లు తెలిపారు. తెలంగాణ పోరాటం నుండి తెలంగాణ ఉద్యమకారుడిగా, బీసీ మున్నూరు కాపు సామాజిక వర్గానికి కృషి చేసినట్టు తెలిపారు. బిఆర్ఎస్ లో ఉద్యమం మొదలు నుండి పనిచేస్తున్న పార్టీలో తగిన గుర్తింపు లేదన్నారు. కార్యకర్తగా ఎమ్మెల్యే ను నేరుగా కలిసి సమస్యలు చెప్పుకోలేని పరిస్థితిలో ఎంతోమంది కార్యకర్తలు ఉన్నారన్నారు. పార్టీలో సరైన గుర్తింపు లేక పార్టీ వీడినట్లు తెలిపారు.

# రైతులకు ఉచిత విత్తనాల పంపిణి

**ముస్తాబాద్ ప్రభాతవార్త:**

తెర్లుమద్ది గ్రామసర్పంచ్ బైతి దుర్గమ్మనవీన్ ఆధ్వర్యములోఉద్యానవన శాఖద్వారా గ్రామములోని 86మంది రైతులకు ఉచితంగా కూరగాయలకు సంబంధించిన విత్తనాలైన టమాటా, బెండకాయ, మిర్చి, తోటకూర, పాలకూర విత్తనాలను గ్రామరైతులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమములో ఉద్యానవనశాఖ అధికారి గోవర్దన్, వ్యవసాయశాఖ అధికారి అనుష, ఏఇఓనరేష్, గ్రామ కార్యదర్శి సౌజన్య, వార్డు సభ్యులు బుద్ధరాములు, చిర్రం మహేష్, నీతెట్లరూప, కొమ్మెటా రాజు, అంతడుపుల మంజులదేవయ్య, కొమ్మేట రాజా లింగయ్య, కొండంవిష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య స్వామి, మామ్నిడ్ల కనుకవ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# రైతుల సంక్షేమమే సొసైటీ ధ్యేయం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండల రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ప్యాక్స్ పని చేస్తుందని ఇంచార్జ్ రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన సర్వ సభ్య సమావేశములో రైతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెడిసిసిబి మేనేజర్ ప్రవీణ్ కుమార్, సిఈవో రవీందర్ రెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు. రైతులు అధిక సంఖ్యలోపాల్గొనక పోవడానికి కారణం సమాచార లోపమే అని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద సొసైటీ సమావేశములో రెండు మూడు గ్రామాలకు చెందిన రైతులు మాత్రమే సమావేశానికి హాజరవడం గమనార్హం.

# సర్పంచుల సమావేశం

ముస్తాబాద్ ప్రభాత వార్త: ఎంపిడిఓ లచ్చాలు ఆధ్వర్యములో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచులకు, అధికారులకు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలములోని ఆయా గ్రామాల సర్పంచులు హాజరై తమగ్రామములో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశములో విన్నవించారు.ో ఎంపీవో వాజిద్, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన ముదిరాజు సంఘము మాజీ మండల అధ్యక్షులు గొడుగు నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం పరామర్శించారు. తన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అకాల మరణం కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, మాజీ ఉపసర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సాదుల్, తిరుపతి ఉన్నారు

## అకాల వర్షానికి నేలకొరిగిన మొక్క జొన్న

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని ఆయా గ్రామాల్లో సోమవారం అర్ధ రాత్రి కురిసిన గాలి వానకు మొక్క జొన్న పంట నేలకొరిగి రైతన్నకు తీవ్ర నష్టాన్ని తెచ్చి పెట్టింది. ముస్కానిపేట, ఆరెపల్లె, కేశన్నపల్లె, పత్తి కుంటపల్లె, తాళ్లపెల్లి గ్రామాల్లోమొక్క జొన్న రైతులు వేసిన వందల ఎకరాలు కోతకు వచ్చే సమయానికి నేల పాలయిందని రైతులు వాపోయారు. అంతే కాకుండా వరితో పాటు ఇతర పంటలు తీవ్రమైన గాలి వాన నష్టాన్ని కలిగించాయని వాపోయారు. పిందె దశలోఉన్న మామిడి తోటలు కూడా రాలి పోవడముతో రైతన్న తీవ్ర నిరాశలో ఉన్నాడు. ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు

## పార్థివ దేహానికి పలువురి నివాళులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన జిల్లా ముదిరాజ్ సంఘ ఉపాధ్యక్షులు గొడుగు నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం పలువురు ముదిరాజ్ సంఘ నాయకులు నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లోపాల్గొన్న వారు మాట్లాడుతూ జిల్లా సంఘం అభివృద్ధి కోసం విశేష కృషి చేసిన నర్సయ్య మన మధ్య లేకపోవడం ముదిరాజ్ సంఘానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమములోముదిరాజ్ జిల్లా అధ్యక్షులు రాము, ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం, జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, తంగళ్ళ పల్లి మాజీ జడ్పిటీసి అంతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సరుగు నరేష్. జిల్లా ఫిషరీస్ వైస్ చైర్మన్ అంబటి శేఖర్, డైరెక్టర్లు శ్రీనివాస్, పర్శరాం, ముదిరాజ్ పెద్దలు రాంగోపాల్, కనుకయ్య, రాయిని ప్రతాప్, మండల అధ్యక్షులు ఎలవేని రమేశ్. పిట్టల భూమేష్, నకకటి ప్రభాకర్ రాజశేఖర్,. తదితరులు పాల్గొని ఘణ నివాళి అర్పించారు.

# ప్రతి పథకం గురించి ప్రజలకు తెలియజేయాలి

**-ఏప్రిల్ 2 నుంచి గ్రామసభలు పెద్ద ఎత్తున నిర్వహించాలి**

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా



మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. ..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 385 గ్రామపంచాయతీలు మరియు ఐదు మున్సిపాలిటీలలోని వార్డులలో గ్రామసభలు/వార్డు సభల నిర్వహణకు తగిన ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని ఆదేశించారు, సంబంధిత ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా సభలు నిర్వహించే ప్రాంతాలలో ఫ్లెక్సీలు/బ్యానర్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం కొరకు ఆడియో సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు ఈ సభల్లో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామసభలు/వార్డు సభలలో స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు నూతన సాంకేతికాలపై అవగాహన

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర స్థాయి అధికారులతో రైతులు నేరుగా మమేకమయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. అలాగే వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్ నానో యూరియా, నానో డిఏపీ వినియోగంపై రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఖర్చులు తగ్గించుకొని లాభాలు పెంచుకోవచ్చని నిపుణులు తెలియజేశారు.



ముఖ్యంగా మామిడి తోటల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, మండల వ్యవసాయ అధికారిని పి. జ్యోతి, ఏఈవోలు రాజేష్, శ్రీలత, గ్రీష్మ, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## జయహో సీతారామ..!

**కోల్వాయిలో కన్నులపండువగా శ్రీ సీతారాముల రథోత్సవం**

**పోటెత్తిన భక్తజనం..ప్రత్యేక ఆకర్షణగా హనుమాన్ దీక్షాపరుల నృత్యాలు**

**శ్రీ రాముని నామ స్మరణతో మార్మోగిన జాతర ప్రాంగణం**

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**

భక్తి పారవశ్యం.. ఆధ్యాత్మిక ఉత్సాహం.. వేలాది మంది భక్తుల







జయజయధ్వానాల మధ్య జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోల్వాయి భక్తి సాగర మైంది. స్వయంభూగా వెలసిన శ్రీ సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్స వాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్స వాల్లో భాగంగా నిర్వహిం చిన శ్రీ సీతారాముల రథోత్సవం భక్తుల పాలిట కన్నుల పండుగగా నిలిచింది. రథంపై కొలువు దీరిన స్వామివారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుండే కాకుండా పొరుగు మండలాల నుండి వేలాదిగా భక్తులు తరలిరావడంతో కోల్వాయి పురవీధులు భక్తజన సంద్రమయ్యాయి.బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం నిర్వహించిన మహా రథోత్సవం కన్నుల పండువగా సాగింది. రథంపై దర్శనమిచ్చిన ఆ దైవ స్వరూపాన్ని చూసి భక్తులు పులకించిపోయారు.

జాతరకు పోటెత్తిన భక్తజనం అ జన సమూహం లో జై శ్రీరామ్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. జాతరలో భాగంగా సాయంత్రం వేళ భక్తి పారవశ్యంలో రథోత్సవం కార్యక్రమాన్ని వేద పండితులు లవకుమారాచార్యులు, కుశకుమార ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, యజ్ఞ యాగాదులు నిర్వహించారు. అనంతరం సన్నాయి వాయిద్యాలు, డప్పు చప్పుళ్లు, డీజే హోరు మధ్య సీతారామచంద్రస్వామిని రథంపై అధిష్టింపజేశారు. రంగురంగుల పుష్పాలతో అలంకరించిన రథం ముందుకు సాగుతుంటే, భక్తులు చేసిన ఖిజై శ్రీరామ్ఖి నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగిపోయాయి. రథోత్సవం కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా హనుమాన్ దీక్షాపరుల నృత్యాల తో అలరించారు. డీజే పాటలు డప్పు చప్పులు కోలాహాల మధ్య రథోత్సవంలో హనుమాన్ దీక్షాపరుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హనుమాన్ దీక్ష పరుల నృత్యాలతో శ్రీరాముని నామస్మరణతో వారి భక్తి గీతాలకు అనుగుణంగా వేసిన అడుగులు, కోలాహలం భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఉదయం నుండే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ పంతుల లక్ష్మణ్, వైస్ చైర్మన్ జెట్టి లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ రంగు లక్ష్మణ్, ఉప సర్పంచ్ నాగరాజు, మరియు ఆలయా కమిటీ సభ్యులు జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, ఆలయ కమిటీ, మాజీ సింగిల్ విండో చైర్మన్ నవీన్ రావు,మరియు గ్రామ యువ నాయకులు గాజర్ల రామచంద్రం గౌడ్,గుండ సురేష్, మెండు హరీష్, ప్రతాప్, చంద్రశేఖర్, చెన్న సంతోష్, గంగాధర్,శాఖపురం రామచంద్రం వివిధ గ్రామాల సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామస్తులు మరియు వేలాదిమంది భక్తులు పాల్గొని తరించారు.

# జగిత్యాల వార్త



## ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ సూర్యనారాయణ రాజుకి జిల్లా ఆత్మీయ వీడ్కోలు



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ప్రస్తుతం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్ఐ సూర్యనారాయణ రాజును మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కిరణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**రాయికల్ ప్రభాతవార్త:**



మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని రాయికల్ సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీసు సుదీర్ రావు పేర్కొన్నారు మంగళ వారం గాంధీ చౌరస్తాలో డ్రంకెన్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారుఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఇబ్బందులు ఎదురవు తున్నాయి వాహన ప్రమాదాలు జరిగి వైద్యం ఖర్చులు అధిక భారంగా మారుతున్నాయి అని విలువైన ప్రాణాలు పోతున్నాయని అందరు జాగ్రత్తగా వాహనాలు నడుపాలని సూచించారుయువత మాదక ద్రవ్యాలకు మద్యానికి లాంటి అలవాట్లు దూరంగా ఉండాలి అని ఆయన అన్నారు ద్విచక్ర వాహనదారులు . నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అర్జున్, సుమన్ కురుసం తిరుపతి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పఠిస్తే అన్ని శుభాలే

**-వేద పండితులు తిగుళ్ల విశ్వనాథ్ శర్మ**

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

జగిత్యాల పట్టణంలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ, శ్రీ చైతన్య జూనియర్ కాలేజి అధినేత ముసిపట్ల రాజేందర్ రూపొందించిన హనుమాన్ చాలీసా 20వేల కార్డులనుస్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో ,విశ్వనాథ శర్మ ఆవిష్కరించారు ఈ సందర్భంగా విశ్వనాథ శర్మ మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పఠనం చేయడం వలన అన్ని శుభాలే జరుగుతాయని అన్నారు.హనుమాన్ చాలీసా కార్డులను రూపొందించడం అభినందనీయమని హనుమాన్ చాలీసా కార్డులను జిల్లాలోని ప్రతి హనుమాన్ ఆలయాలలో భక్తులకు అందజేయడం జరుగుతుందని, భక్తులందరూ హనుమాన్ చాలీసా పఠించి స్వామివారి కృపకు పాత్రులు కావాలనికోరారు,ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొత్త మోహన్, కార్యదర్శి వీరబత్తిని శ్రీనివాస్, కొత్తపెల్లి శ్రీనివాస్, ఉమాపతి రంజిత్ కృష్ణ సంతోష్ కళకెల్ల అన్ ఉతశపత్ని రంజత, కృష్ణా, సంతోష్, భూషణం, రాధాకిషన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత జీవితం ఆనంద మయం కావాలి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

**-కళాశ్రీ అధినేత గుండేటి రాజు**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ యందు గల శ్రీ శ్రీనివాసంజనేయ భవానీ శంకర దేవాలయంలో పని చేస్తున్న ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ మేడిపెల్లి రాజన్న పద్మావతి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అయిన అది వయసుకు మాత్రమే అని మనసుకు ఉండదని, విశ్రాంత జీవితం ఆరోగ్య ఆనందమయం కావాలిని పేర్కొన్నారు. అనంతరం రాజన్న పద్మావతి లకు వేద పండితుల ఆశీర్వదాం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ ఈ ఓ సురేందర్, బ్రహ్మశ్రీ రుద్రంగి గోపాలకృష్ణ, శేషి, గౌరిశెట్టి రాజు, లవకుమార్, గౌరిశెట్టి దేశాయి, మంచాల గోపాల్, రాగి వెంకటేశం, గోలి శ్రీనివాస్, బొడ్ల రాజు, మెడిపెల్లి శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఒక వరం

### -జిల్లాలో పథకం సద్వినియోగం-కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. మహిళలకు మరింత శక్తిని అందించిన ఈ పథకం, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు. ఆర్టీసీలో మహాలక్ష్మి కింద 290 కోట్ల ఉచిత ప్రయాణం ద్వారా పదివేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా అవడంతో కరీంనగర్ బస్టాండ్ లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల మహిళలు ఆర్థికంగా ప్రయోజనం పొందడమే కాకుండా, ఉపాధి, విద్య, వైద్యం వంటి రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళలు విద్యార్థులు కార్యాలయాలకు పాఠశాలలకు వివిధ పనుల కోసం వెళ్లేందుకు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకుంటున్నారని వివరించారు. గ్రామ గ్రామానా ఈ పథకం పై మరింత విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. జిల్లాలో మహాలక్ష్మి పథకం సక్సెస్‌ఫుల్‌గా అమలవుతూ మహిళల సాధికారతకు బలమైన వేదికగా నిలుస్తోందని కలెక్టర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక అభివృద్ధిలో వినూతనమైన మార్పు తీసుకొచ్చిందని తెలిపారు. ఈ పథకం గొప్ప మైలురాయి సాధించిందని మహిళలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు ఫ్యామిలీ ఫంక్షన్లు కార్యాలయాలకు వెళ్లేందుకు పర్యటక



ప్రాంతాలు సందర్శించేందుకు సమావేశాలకు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. కరీంనగర్ జిల్లాలో మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 6.91 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించారని తెలిపారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళ ప్రయాణికులు 308.84 కోట్ల లబ్ది పొందారని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక కార్యక్రమంలో ఈ పథకంపై విస్తృతంగా ప్రజా ప్రతినిధులు అధికారులు మహిళలు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రయాణికులను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్,ఆర్డిఓ కే మహేశ్వర్,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ స్వరూపా రాణి,ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు పి మల్లేశం,ఎస్ భూపతిరెడ్డి ,వన్ డిపో మేనేజర్ విజయ, మాధురి, ఆర్టీసీ అధికారులు సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాజా అందించిన సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శం

### -పదేళ్ల విధి నిర్వహణ లో మచ్చ లేని ప్రజా ముద్ర

### -మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

దాదాపు పదేళ్ల పాటు చిగురుమామిడి మండల ప్రజలకు సేవల్ని అందించిన మండల పరిషత్ సూపరిండెంట్ ఎండీ ఖాజా మొయినుద్దీన్ ను మండల ప్రజలు మరిచిపోలేరని, వారు అందించిన శాఖా పర సేవలు భవిష్యత్తు తరాలకు ఆదర్శమని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి కొనియాడారు. చిగురుమామిడి మండల పరిషత్ లో సూపరిండెంట్, ఇంచార్జి ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ఎండీ ఖాజామొయినుద్దీన్ పదవీ విరమణ కార్యక్రమం స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున జరిగింది. ముఖ్య అతిథులు గా హాజరైన తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రజలకు సకాలంలో అందజేయడం ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల విధి నిర్వహణ లో భాగం. అలాంటి సేవలు అందించిన ఘనత ఖాజాకు దక్కుతుందని, మచ్చ లేని సమర్థవంతమైన అధికారిగా అభిమానం సంపాదించుకోవడం, ఇదే



మండలంలో రిటైర్మెంట్ కావడం కూడా గొప్ప అని అన్నారు. అనంతరం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రకాల రాజకీయ పార్టీల నాయకులు, మిత్రులు, అభిమానులు, బంధువులు తదితరులు పదవీ విరమణ వీడ్కోలు సందర్భంగా మెమంటో, శాల్వా, పూల దండలతో ఘనంగా సన్మానాలు, సత్కారాలు చేశారు. కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల ఉన్నత అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఎంపీడీఓ విజయ్ కుమార్, తహసీల్దార్ రమేష్, సర్పంచ్ ఆకవరం భవాని, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు భరించలేక వివాహిత బలవన్మరణం

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**



కుటుంబ గొడవల కారణంగా వివాహిత ఉరి వేసుకొని బలవన్మరణం పొందిన ఘటన చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ లో జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రోజున మెడబోయిన రాధిక (25) అను వివాహిత తన భర్త, అత్త వేధింపులు భరించలేక ఇంటిలోని రేకుల బొంగుకు ఉరి వేసుకొని మరణించినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి పెసరి చంద్రయ్య దరఖాస్తు మేరకు, తన కుమార్తె మెడబోయిన రాధికను ముల్కనూర్ గ్రామస్థుడైన మెడబోయిన రమేష్‌కు ఇచ్చి 2021 సంవత్సరంలో వివాహం జరిపించారు. వివాహ సమయంలో కట్నం కూడా ఇచ్చారు. వీరికి ఒక ఆడపిల్ల జన్మించినప్పటి నుండి భర్త రమేష్, అతని తల్లి కమలమ్మ అదనపు కట్నం డబ్బుల గురించి, అలాగే ఆడపిల్ల పుట్టిందని రోజూ వేధించేవారని, ఈ విషయాన్ని మృతురాలు అప్పుడప్పుడూ ఫోన్ ద్వారా తనకు తెలిపేదని తండ్రి తెలిపారు. భర్త, అత్త వేధింపులు భరించలేక తన కూతురు ఉరి వేసుకొని బలవన్మరణం చెందిన విషయం తన బంధువు రజిత తనకు ఫోన్ చేసి, మీ కుమార్తె ఇంట్లో ఉరి వేసుకుందని, ప్రాణాలతో ఉండగానే 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపింది. అక్కడ వైద్యులు పరీక్షించి, మృతురాలు అప్పటికే మరణించినట్లు నిర్ధారించారని తెలిపారు. మృతురాలి తండ్రి దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## పదవీ విరమణ పోలీసులకు సన్మానం

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన నలుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం మంగళవారం కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ పోలీసు కమీషనరేటు సీసీఆర్బీ ఎస్సై రాజేశం, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై మహమ్మద్ జమీరుద్దీన్, ఏఆర్ విభాగం ఏఆర్ ఎస్సైలు యం.డి. ఇక్బాల్, యం.డి. అంకుషావలి పదవీ విరమణ పొందారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అడిషనల్ డీసీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన నలుగురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ శ్రీనివాస్ జి, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త



## ఆహార పదార్థాలపై సమగ్ర విశ్లేషణ జరపాలి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభా గంలో ఆహార విశ్లేషణ పద్ధతులు అనే అంశంపై రెండు రోజుల కార్యశాల నిర్వహించారు. ముఖ్యఅతిథి వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేశ్ కుమార్ మాట్లాడుతూ ఆహార విశ్లేషణ పై జరిగిన ఈ కార్యశాల ఆహార పదార్థాల లక్షణాలను అధ్యయనం చేసే ప్రక్రియతో పాటు వివిధ రకాల పరిరక్షించే పద్ధతులను నేర్చుకోవటం మంచిదన్నారు. నాణ్యమైన ఆహారంతో పాటు పోషక పదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని ఈ ఆహార విశ్లేషణ విద్యార్థులలో పరిశోధన పద్ధతులను నేర్చుకోవటమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యశాలను బాగా వినియోగించుకున్నారని తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌ను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి

### -ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాల్

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మండలంలోని పచ్చునూర్ గ్రామా ఫీల్డ్ అసిస్టెంట్ పోచాలను అధికారులు మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎలకపల్లి పాల్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పచ్చునూర్ గ్రామస్తులతో కలిసి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాల్ మాట్లాడుతూ పచ్చునూర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కూరాకుల పోచాలు పై రాజకీయ కక్షలో భాగంగా ఓ పత్రిక అసత్యపు ఆరోపణలు, ఓ మహిళపై ప్రచురించిన వార్త కథనాలు సరికాదని పూర్తిగా ఖండించారు. ఫీల్డ్ అసిస్టెంట్ పై గ్రామంలో అధికారులు విచారించకుండానే విధుల్లో నుంచి తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామంలో మూడు మాసాలుగా ఉపాధి హామీ పని లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పని ఫీల్డ్ అసిస్టెంట్ లేక మొక్కల సంరక్షణ లేకవడంతో మొక్కలు ఎండిపోతున్నాయని తెలిపారు. మండల అధికారులు స్పందించి తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్‌గా పోచాలను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గోపు మైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు పిట్టల మల్లేశం, కల్వల రవి, రామంచ ప్రవీణ్, మందల మల్లారెడ్డి, అంతడుపుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**సుద్దాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (శితిదిళీ) సర్వసభ్య సమావేశం మంగళవారం సంఘ ఇన్‌చార్జి ఎన్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ ఆర్థిక కార్యకలాపాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంఘం ద్వారా రైతులకు విస్తృతంగా రుణాలు అందించినట్లు తెలిపారు. ఎస్ఏఓ రుణాల కింద రూ. 7 కోట్లు 90 లక్షలు, ఎల్‌టిఎం రుణాల కింద రూ. 1 కోటి 30 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఎరువుల విక్రయం, యూరియా,విత్తనాల పంపిణీ ద్వారా సుమారు రూ. 60 లక్షల మేర లావాదేవీలు జరిగినట్లు చెప్పారు. సంఘంలో ప్రస్తుతం రూ. 10 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయని తెలిపారు. అలాగే ఎలిగేడు గ్రామంలో 7.20 గుంటల విస్తీర్ణంలో 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము నిర్మాణానికి స్థలం కేటాయించినట్లు వెల్లడించారు. సంఘ కార్యదర్శి సతీష్, మాజీ డైరెక్టర్లు అల్లాడి వెంకటరావు, నాగయ్య, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఉద్యోగ విరమణ పొందిన పారిశుద్య కార్మికులకు ఘన సన్మానం



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిదిలో పారిశుద్య కార్మికులుగా విధులు నిర్వర్తించిన నలుగురు పారిశుద్య కార్మికులకు మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్) అధ్యక్షతన వారిని ఘనంగా సన్మానించారు. మంగళవారం నలుగురు పారిశుద్య కార్మికులు దొడ్డె మొగిలి, గాజుల ఎల్లయ్య, బూడిద సారయ్య, గుల్లి మొగిలిల పదవి కాలం పూర్తయినందున వారిని ఘనంగా సన్మానించి మెమెంటో అందజేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్, కమీషనర్ అయాజ్‌లు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడే వ్యక్తులలో పారిశుద్య కార్మికులు ముందుంటారని, వారు ఎల్లప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి పనిచేస్తారని వారు అన్నారు. ఉద్యోగి పదవి విరమణ పొందుతున్నాడంటే వారు సలహాలు ఇచ్చే స్థాయికి ఎదిగారని, పదవి విరమణ పొందామని ఇంటి వద్ద ఉండకుండా మాలాంటి వారికి సలహాలు, సూచనలు ఇవ్వలని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్, కమీషనర్ అయాజ్‌లు అన్నారు. కార్మికులకు సిపిఎస్ వంటి సమస్యలు ఇప్పటి వరకు పూర్తిచేసానని, తాను ఉన్నంతవరకు ఎటువంటి సమస్యలు వచ్చిన తమ వద్దకు తీసుకురావచ్చని, ఇప్పుడున్న పాలకవర్గంకు తమ సలహాలు సూచనలు అవసరమని వారు పేర్కొన్నారు. అనంతరం నలుగురు పారిశుద్య కార్మికులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ముంతాజ్ అలీ, మేనేజర్ జి రాజిరెడ్డి, ఎఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, పొనగంటి రాము, మాచర్ల రాజు, కొలుగూరి సురేష్, తుర్పాటి చందన, పొనగంటి విష్ణు, మైస శిరీషలతో పాటు నాయకులు మంద రాజేష్, దిడ్డి రాములతో పాటు పలువురు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమీషనర్‌కు ఘన సన్మానం.,



తెలంగాణ రాష్ట్ర వాప్తంగా ఇంటి పన్ను వసూళ్లలో 100 శాతం పూర్తి చేసుకున్న జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాయిని రవిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ పన్ను వసూళ్లలో జమ్మికుంట పేరున రాష్ట్ర స్థాయిలో చేర్చిన పట్టణ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

## డంపింగ్ యార్డ్ రద్దు చేయాల్సిందే

### -- పోస్ట్ కార్డ్ ఉద్యమానికి శ్రీకారం





**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేయాలంటూ ప్రజలు నిరసన తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం కనిపించక పోవడంతో అఖిలపక్ష నాయకులు పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి 6000 పోస్ట్ కార్డులను కొనుగోలు చేసి మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన నిరసన దీక్ష శిబిరం వద్ద వాటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజారోగ్యాన్ని కాపాడడం కోసం డంపింగ్ యార్డ్ ఏర్పాటును ప్రజలు నిరసిస్తున్నారని, కానీ ప్రజల నిరసన... ప్రభుత్వానికి తెలియకపోవడంతో ప్రభుత్వంలో చలనం కనబడడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు ప్రజల ఆకాంక్షను తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య పద్ధతిలో ముఖ్యమంత్రికి ప్రజల ద్వారా లేఖ రాయించే ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రజల ఆకాంక్షను తెలియజేస్తూ హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు 6000 ఉత్తరాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించనున్నారని ఆయన అన్నారు. ఈ లేఖల ద్వారానైనా ప్రజల నిరసన, ప్రజల ఆకాంక్ష, ప్రజల కోరికలు ప్రభుత్వ పెద్దలు తెలుసుకోవాలని, ఇంతే కాకుండా ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ప్రజల ఆరోగ్యానికి నష్టం వాటిల్లె డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, పోలాడి రామారావు, బండ శ్రీనివాస్, ఎడవల్లి కొండల్ రెడ్డి, వర్ధినేని రవీందర్ రావు, గందె శ్రీనివాస్, కట్కూరి మల్లారెడ్డి, బండ సింధుజ, శంతన్ రెడ్డి, ఎండి. గఫార్, మేకల రాజిరెడ్డి, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, టిఎస్ సింగ్, కొండపాక శ్రీనివాస్, సంజీవ్, లక్ష్మణమూర్తి, జెకె ప్రభాకర్, గోపాల్ రావు పాల్గొన్నారు.

## పులవేణి కొమురయ్య చూపు సజీవం

### నేత్రదానంతో ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగులు...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కుల గూడెంలోని హనుమండ్లపల్లెకు చెందిన పులవేణి కొముర య్య (82) సోమవారం అనారోగ్యానికి గురై మృతి చెందాడు. డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి సమాచారము మేరకు సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు(డీలర్) నేత్రదానంపై అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీపీ ఐ బ్యాంక్ కు పంపించారు. పులవేణి కొమురయ్య నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య పులవేణి కేతమ్మ, కుమారులు చంద్రయ్యకవిత, వెంకటేష్‌మాధవి, కుమార్తెలు, గండు దేవక్కసంపతి, జీలుక పద్మతిరుపతి లకు సహకరించిన గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య, ముత్యాల జగదీశ్వర్, చిదురాల శ్రీనివాస్, డాక్టర్ తిరుపతి లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి, ముఖ్య సలహా దారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు ,లగిశెట్టి చంద్రమోళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## కొత్త బస్ సర్వీసుల కోసం మంత్రి పొన్నంకు వినతి



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు నూతన బస్ సర్వీసులకు ఆమోదం తెల పాలని రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు కోరారు. హైదరాబాద్ లో మంత్రి నివాసంలో హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. హుజురాబాద్ డిపో పరిధిలో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరలో సర్వీసులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఇప్పటికే బేతిగల్ టు కరీంనగర్, మర్రిపల్లిగూడెం నుండి హైదరాబాద్, జమ్మికుంట నుండి హైదరాబాద్ డైరెక్ట్ సర్వీసులు ప్రారంభం కాగా ఇంకొన్ని ప్రాంతాలకు కూడా నూతన సర్వీసులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్, గూడూరి స్వామి రెడ్డి, నేరెళ్ళ మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సి సి కెమెరాల ఏర్పాటు

### చల్లూరులో సి సి కెమెరాలు ప్రారంభించిన అడిషనల్ డి సి పి.



**వీణ వంక,ప్రభాత వార్త:** నేరాల నియంత్రణకు సి సి కెమెరాలు తోడ్పాటు నందిస్తాయని, ఒక్క సి సి కెమెరా వంద మందితో సమానమని కరీంనగర్ అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ పి. వెంకటరమణ అన్నారు. మంగళవారం మండలంలోని చల్లూరు గ్రామము లో గ్రామస్థుల సహకారంతో ఒక లక్షా డెబ్బది వేల తో 13 సి సి కెమెరాలు ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యములో ఏర్పాటు చేయగా,ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డిసిపి, ఎ సి పి మాధవి,రూరల్ సీఐ లక్ష్మి నారాయణ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామములో కెమెరాల తప్పనిసరని ,ఇప్పటికే నాలుగు గ్రామాల్లో కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నేరం జరిగినప్పుడు వీలైనంత త్వరగా పరిష్కరించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని,పెద్ద పెద్ద నేరాలకు సి సి కెమెరాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు.సి సి కెమెరాల ఏర్పాటు కు సహకరించిన దాతలందరిని అభినందించారు.వీటిని ఏర్పాటు చేసుకోవడంతో పాటు కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.అనంతరం పోలీస్ అధికారులను,దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,ఉప సర్పంచ్ ఫసియోద్దీన్,పాలక వర్గ సభ్యులు ,నాయకులు ఎక్కపల్లి లక్ష్మణ్, పొదిల రమేష్,తిరుపతి,శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాలి వానకు నేలకొరిగిన మొక్క జొన్న.

**వీణ వంక,ప్రభాత వార్త:**



వీణ వంక మండలం లో మంగళవారం సంభవించిన భారీ గాలి వానకు మండ లములో నీ రామకృష్ణ పూర్, పోత రెడ్డి పల్లి గ్రామాల్లో వందలా ది ఎకరాల్లో మొక్క జొన్న పంట లు నెల పై పడి పోయినట్లు ఎజ్జు మిగిలి, ఉడుత రవి, కొలిశెట్టి ఐలయ్య, అప్పని సంపత్,అప్పని ఐలయ్య,శ్రీనివాస్ లు తెలిపారు.వెంటనే ప్రభుత్వం సర్వే నిర్వహించి ఆదుకోవాలని కోరారు.

## మృతుడు పులవేన కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన పులవేన కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మృతిని కుటుంబ సభ్యులను పరా మర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.మృతుని కుటుంబానికి దైర్యం చెప్పారు. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 10 వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి చందన శంకర్, పోచయ్య,పోచమల్లు చందు, రాజు, శ్రీధర్, లల్లు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాకు ప్రభావితం కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### -పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ -ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సోషల్ మీడియాకు ప్రభావితం కాకుండా విద్యార్థులు తమలోని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. మంగళవారం పెద్దపల్లిలోని స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల వీడ్కోలు మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏసిపి గజ్జి కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా తమలోని ప్రతిభను గుర్తించి రాణించాలని సూచించారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని



అన్నారు. అనంతరం శాతవాహన యూనివర్సిటీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి, ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు ఏసిపి గజ్జి కృష్ణ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పద్ధతుల్లో నాలుగు శస్త్రచికిత్సలు విజయవంతం

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పద్ధతుల్లో నాలుగు శస్త్రచికిత్సలు విజయవంతం అయ్యాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో జమ్మికుంటకు చెందిన 50 ఏళ్ల మహిళకు, చికురాయికి చెందిన 42 ఏళ్ల మహిళకు గర్భాశయ సమస్యల నేపథ్యంలో నిపుణులైన వైద్యుల బృందం ఆధునిక వైద్య పద్ధతిలో హిస్టరెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. అలాగే ఓదెలకు చెందిన 32 ఏళ్ల మహిళకు మరియు నిమ్మనపల్లికి చెందిన 55 ఏళ్ల మహిళకు గాల్ బ్లాడర్ నెక్ లో రాళ్లు ఉన్నట్లు గుర్తించి, వారికి లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్రచికిత్సల్లో లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, డాక్టర్ మీరాజ్, డాక్టర్ రవళిక మరియు అనస్థీషియా డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం, 2డి ఎకో, లాప్రోస్కోపిక్, యూ రాలజీ, రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఆసుపత్రిలో అన్ని సేవలు ఉచితమని, ఎవరికీ లంచం ఇవ్వరాదని, పారిశుధ్యం లేదా ఇతర సమస్యలు



ఉంటే నేరుగా నర్సింగ్ సూపరిం టెండెంట్, ఆర్ఎమఓ లేదా తనను సంప్రదించవచ్చని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆపరే షన్లు చేసిన వైద్య బృందాలను, ఓటి సిబ్బందిని ఆయన ప్రత్యే కంగా అభినందించారు.

# పరలోక ఆశీర్వాద పండుగలు.. సన్నాహక సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ సింగరేణి క్రీడా మైదానంలో ఏప్రిల్ 22, 23, 24 తేదీలలో నిర్వహించనున్న 'పరలోక ఆశీర్వాద పండుగలు' విజయవంతానికి సన్నాహాలు వేగవంతమయ్యాయి. ఈ నేపథ్యంలో విట్టల్ నగర్‌లోని బి.డి.ఎస్ ప్రార్థనా మందిరంలో రామగుండం నియోజకవర్గ పాస్టర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పెద్దపల్లి జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డిలైట్ నతానియేల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దాస్, సంయుక్త కార్యదర్శి ప్రజార్షి, ఖజాంచి థామస్, కార్యవర్గ సభ్యులు రవి వర్మ, ప్రసన్న కుమార్, ప్రభాకర్, దేవవర కుమార్ పాల్గొన్నారు. అలాగే వైద్యుడు కిరణ్, విలాసాగరపు శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పండుగల ద్వారా దేవుని వాక్యం, ఆశీర్వాదం, రక్షణ సందేశం ప్రజల్లో విస్తరించాలని ఆకాంక్షి ంచారు. గోదావరిఖని ప్రాంతమంతటా ఆత్మీయ మేల్కొలుపు కలగాలని తెలిపారు. విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రతి పశువుకు టీకా తప్పనిసరి

### -సర్పంచ్ భూమేష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దికొండ భూమేష్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణ రైతుల ఆర్థిక స్థితికి ఎంతో కీలకమని తెలిపారు. గాలికుంటు వంటి వ్యాధులను నివారించాలంటే ప్రతి పశువుకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 250 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. రైతులు చురుకుగా పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించారు. అలాగే జూన్ నెలలో పశు



వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి రఘుపతిరెడ్డి, వార్డు సభ్యుడు ఎర్రం రమణ రెడ్డి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ జూని, గోపాలమిత్రులు తిరుపతి, శ్రీకాంత్, ఫక్రుద్దీన్, సమ్మయ్య, తిరుపతి యాదవ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

# జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య సేవలు అభినందనీయం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కొనియాడారు. మంగళవారం రంగంపల్లిలోని సాయి గార్డెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్య అతిథిగా హాజరై పంచాయతీ అధికారి సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవీ విరమణ పొందుతున్న జిల్లా పంచాయతీ అధికారికి అభినందనలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడంలో పంచాయతీ అధికారి కీలక పాత్ర పోషించారని, కేటాయించిన విధులను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నిర్వహిస్తూ బాధ్యతలను నెరవేర్చే వారని పేర్కొన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా అవసరమైన సమయంలో ప్రభుత్వానికి తమ సూచనలు సలహాలు అందజేస్తూ సేవలు అందించాలని కోరారు. పదవీ విరమణ తర్వాత వారి జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవీ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ రామగుండంలో ఏజీఎం (హెచ్ఆర్) విజయ్ కుమార్ సిక్దార్‌కు ఘన వీడ్కోలు

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



ఎన్టీపీసీ రామగుండంలో ఏజీఎం (హెచ్ఆర్)గా విధులు నిర్వహించిన విజయ్‌కు మార్ సిక్దార్ పదవీ విర మణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. 2007లో సంస్థ లో చేరిన ఆయన, తన సేవా కాలమంతా అంకితభావంతో, నిబద్ధతతో పనిచేసి సంస్థకు విశేష సేవలు అందించారు. సంస్థలో మానవ వనరుల అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. ఉద్యోగులతో సత్సంబంధాలు నెలకొల్పడం, సానుకూల వాతావరణం సృష్టించడం, సమర్థవంతమైన హెచ్ఆర్ విధా నాలను అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన సరళ స్వభావం, మార్గదర్శకత్వం, సహృదయత సహచరులపై చిరస్థాయిగా ముద్ర వేసాయి. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత సిక్దార్‌ను సన్మానించి, సంస్థకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. అలాగే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి కూడా హాజరై సిక్దార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు, ఉద్యోగులు, సహచరులు , ప్రభావిత ప్రాంతాల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన దినోత్సవం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం పురపాలక సంస్థ పరిధిలోని 41వ డివిజన్ జవహర్ నగర్-1 అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, చిన్నారుల ప్రారంభ విద్యా దినోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు శిశు అభివృద్ధి అధికారి అలేఖ్య, విభాగ ప్రజాప్రతినిధి మార్కపురి సూర్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మార్కపురి సూర్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చిన్నారుల సంఖ్య పెరగడానికి దోహదపడుతుందని అన్నారు. గర్భిణీలు, బాలింతలు కేంద్రానికి వచ్చి పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలరని సూచించారు. అందువల్ల అంగన్వాడీ సేవలను వినియోగించుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని



పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రాన్ని శుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. మరింత మంది చిన్నారులు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కంద్రానికి అవసరమైన సదుపాయాలపై తన దృష్టికి తీసుకువస్తే మండలిలో చర్చించి ఆమోదం పొందేలా కృషి చేస్తానని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కపురి ప్రసన్న లక్ష్మి, అంగన్వాడీ ఉపాధ్యాయులు అరుణ, జయసుధ, గర్భిణీలు, బాలింతలు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. సర్దార్ వల్లభాయ్ పటేల్ 140 వ జయంతి సందర్భంగా2015 ఆగస్టు 31 నుండి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. దీనిలో భాగంగా హర్యానా రాష్ట్రానికి తెలంగాణ రాష్ట్రానికి మధ్య లింకు చేస్తూ హర్యానా రాష్ట్రం సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వేష భాషలు, జీవన విధానం తెలంగాణ రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు తెలుసుకునే విధంగా, తెలంగాణ రాష్ట్రం యొక్క సాంస్కృతి సాంప్రదాయాలు, వేష భాషలు, జీవన విధానం రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు తెలుసుకునే విధంగా, ఒక రాష్ట్రం జీవన విధానం ఇంకొక రాష్ట్రం అవగాహన చేసుకుని భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదాన్ని తెలియజేయడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు, ఏక్ భారత్ శ్రేష్ఠభారత్ ప్రోగ్రాం కన్వీనర్ ఉమాదేవి, ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, గట్టు శ్రీవాణి, మాధవరావు శారద, బండపల్లి మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్, సి ఆర్ పి సురేందర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జేమ్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ,ద్వితీయ ,తృతీయ విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ బ్రోంజ్ మెడల్స్ వీటితోపాటు ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్స్ పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి పాఠశాల డైరెక్టర్ లింగారావు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు అలాగే గురుకులాలో సీట్లు సాధించిన ఏడుగురు విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ లింగారావు గారు తల్లిదండ్రుల సమక్షంలో అభినందించడం జరిగింది

## జాతీయస్థాయి పోటీలలో వీణాదరి విద్యార్థి ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని వీణాదరి ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు మార్చి 23 నుండి 27 వరకు జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ ఇండోర్ స్టేడియంలో జరిగినటువంటి 26వ జాతీయస్థాయి సబ్ జూనియర్ సేపక్ తక్రా పోటీల్లోవీణాదరి హైస్కూల్ లో 7వ తరగతి చదువుతున్న భీమనాతిని.కీర్తి చందన పాల్గొని జాతీయస్థాయి పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచారు ఈ విద్యార్థినిని పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మోనిక , కరస్పాండెంట్ రాకేష్ ఇంఛార్జి హెడ్ మాస్టర్ ఆంజనేయులు పిఈటీ శ్రీకాంత్ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.



## అన్ని రంగాలలో రాణిస్తున్న సిద్ధార్థ విద్యార్థులు

### విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



తమ సిద్ధార్థ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ తమ ప్రతిభను చూపుతున్నారని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఒకినవ మార్షల్ అకాడమీ చీఫ్ ఇన్స్పెక్టర్ షిహాన్ వసంత్ కుమార్ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ పుల్లూరి శ్రీనివాస్ కరాటే గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించగా సిద్ధార్థ విద్యా సంస్థల విద్యార్థులు 43 మంది పలు స్థాయిలలో అత్యంత ప్రతిభ కనబరచగా వారికి గ్రేడ్లను అందజేసి మాట్లాడారు. తమ పాఠశాలలో విద్యతోపాటు విద్యార్థులకు కరేటే యోగా తైకాండో సంస్కృతిగా కార్యక్రమాలు సాంప్రదాయాలు తదితర అంశాలపై విద్యార్థులను అత్యున్నతులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా చొప్పదండిలో విద్యను అందించడం ఆనందంగా ఉంది అని అన్నారు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పలు విజయాలను సాధిస్తున్నామని పేర్కొన్నారు తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎన్నో బహుమతులను కైవసం చేసుకున్నారని తెలిపారు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేస్తున్నామని అన్నారు

## మాల విరమణ మండపానికి చేరుకున్న ఉత్సవమూర్తులు

మల్యాల/ప్రభాతవార్త



చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తులను అర్చకుల ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష మాల విరమణ కేంద్రానికి తరలించారు, అంతేకాకుండా ఆలయంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు,

## వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన మాడల్ స్కూల్ విద్యార్థులు

రామడుగు ప్రభాతవార్త :

రామడుగు మండలం లోని వెలిచాల లో ఉన్న స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని మంగళవారం నాడు రామడుగు మండల మోడల్ స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులుసందర్శించారు. విద్యార్థులకు మంచి మార్గంలో ఉంచడానికి ఈరోజు స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించామని, పిల్లలు తల్లిదండ్రులను ఎలా చూసుకోవాలి పెద్దలను ఎలా గౌరవించాలో అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఉపాధ్యాయులన్నారు . సుజాత, పద్మ, తిరుపతి రెడ్డి, రాజేశం ప్రధాన ఉపాధ్యాయులు మనోజ్ కుమార్,స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.




# చొప్పదండి వార్త



## శ్రీ ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ రోడ్లో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ ఆంజనేయ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఆలయ అర్చకులు ఉదయం ధ్వజారోహణ నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం యజ్ఞం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివల్లి నరసయ్య, అర్చకులు శ్రీకాంత్, శ్రీధర్, శ్యాంసుందర్ మాజీ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## నూతన నియామకం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా గడ్డం హరీష్ ని నూతనంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ లో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా సమావేశం జరిగింది. సమాచార హక్కు చట్ట వ్యవస్థాపక అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జాతీయ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో హరీష్ ను నియమించారు. అనంతరం నియామక పత్రాన్ని అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తెడ్డు శ్రీజవిజయ్, నాయకులు భూమేశ్వర్, కొండయ్య, సాయికిరణ్, సమీర్, నగేష్, నందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ విద్యార్థులకు స్నాతకోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు స్నాతకోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భంగా పిల్లలు వారి తరహాలో దేశభక్తి గేయాలు , భక్తి గీతాలు, చదువులకు సంబంధించిన స్కిట్లు, వివిధ రకాలుగా నృత్యాలతో అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మాట్లాడుతూ శిశు మందిరం పాఠశాల లో చదవడం వల్ల వారి పిల్లలకు మన దేశ సంస్కృతి సంప్రదాయం, దేశ భక్తి దైవ భక్తులు అలవడడం కాకుండా చదువుల్లో కూడా ఎంతో నేర్చుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు ప్రముఖ వైద్య దంపతులు డాక్టర్ కట్కం జగదీశ్వర్ డాక్టర్ అనురాధ లు మాట్లాడుతూ ప్రస్తుతం వారు ఉన్న మంచి స్థితికి కారణం శిశు మందిరం లో విద్యాబుద్ధులు నేర్చుకున్న కారణం చాలా ముఖ్యమైనదని, ఈ రోజు చదువుకున్న పాఠశాలకు ముఖ్య అతిథులుగా రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబంధ కారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవికిరణ్, కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్, కోశాధికారి నీలి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, ఆచార్య బృందం, పోషకులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకంతో మహిళల ఆర్థిక ప్రగతి

**-వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**-తిప్పాపూర్ బస్టాండ్‌లో మహిళలకు '10 వేల కోట్ల ఆదా' వేడుకలు**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు రూ.10 వేల కోట్ల ప్రయాణ ఛార్జీలు ఆదా చేసిన సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై మహిళా ప్రయాణికులకు ఉచిత టికెట్లు అందజేసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ నుండి ఇతర ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశారని కొనియాడారు. నియోజకవర్గంలో మహిళా సంఘాల ఆర్థిక ఎదుగుదల కోసం ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ఆరు బస్సులను ఏర్పాటు చేశామని వివరించారు. ఉచిత



బస్సు ప్రయాణం వల్ల ఆదా అవుతున్న నగదును మహిళలు తమ పిల్లల చదువులకు, కుటుంబ అవసరాలకు వాడుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, డిపో మేనేజర్ శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమనీయం..శ్రీరాముల కల్యాణం

మల్కపేట సీతారామస్వామి ఆలయంలో పరిణయ వేడుక

వైభవంగా రెండవ వార్షికోత్సవం వేడుకలు

పట్టువసాస్త్రలను సమర్పించిన నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మల్కపేట గ్రామంలో రిజర్వాయర్ కట్టపై నిర్మించిన శ్రీసీతారామ స్వామి ఆలయంలో రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దాదాపుగా మూడు రోజుల నుంచి బ్రహ్మోత్సవ ఉత్సవాలు జరగగా మంగళవారం స్వామివారి కళ్యాణం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ మ్రనరసింహారావు, వారి సతీమణి సునీల, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్చకుల వేదమంత్రోత్సవాల మధ్య కళ్యాణ తంతు కన్నుల విందుగా జరిగింది. ఈ కళ్యాణ వేడుకకు మారుమూల గ్రామాలను ఉండే కాకుండా రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి వేల



సంఖ్యలో అత్యధికంగా భక్తజనం రావడంతో రామాలయమంతా రామనామ జపంతో మార్మోగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు, మల్కపేట గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. కళ్యాణం తిలకించిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు. ఈ వేడుకలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి అధిక సంఖ్యలో భక్తులు, వేములవాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు ప్రజాప్రతినిధులు, వేములవాడ పట్టణ కౌన్సిలర్లు, సెస్ డైరెక్టర్లు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన మత్తు ఇచ్చి విజయవంతంగా రొమ్ము గడ్డ ఆపరేషన్



వేములవాడ, ప్రభాతవార్త:

అరుదైన మత్తు ఇచ్చి రొమ్ము గడ్డ ఆపరేషన్ విజయవంతంగా చేశామని వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీందర్ తెలిపారు. మంగళవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో జగిత్యాల జిల్లాకు చెందిన 60 ఏళ్ల మహిళ రొమ్ములో గడ్డతో చికిత్సకు వచ్చిందని ఆమె చాలా ఏళ్లుగా షుగర్ వ్యాధితో బాధ పడుతుండటంతోపాటు నోటిని పూర్తిగా తెరవడంలో ఇబ్బంది ఉండటంతో జనరల్ అనస్థీషియా ఇచ్చేందుకు అనువుగా లేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో హైదరాబాద్ ఆసుపత్రికి పంపాల్సి ఉన్న మత్తు వైద్యులు తిరుపతి, రాజశ్రీ సలహాతో ఇక్కడే ఆపరేషన్ చేయాలని సీనియర్ ఆపరేషన్ నిపుణులు పెంచలయ్య నిర్ణయించారని తెలిపారు. డాక్టర్ మోహన్ క్రిష్ణ, అలేఖ్యలతో కలిసి మత్తు వైద్యులు తిరుపతి, రాజశ్రీ సెగ్మెంటల్ థొరాసిక్ ఎంపిడ్యూరల్ అనస్థీషియా ద్వారా పరేషన్ విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆపరేషన్ చేసిన వైద్య బృందాన్ని రవీందర్ అభినందించారు. ఆసుపత్రిలో గతంలో లాగా సాధారణ కాన్పులు, ఆపరేషన్లు జరుగుతున్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆపరేషన్‌లో పాల్గొన్న ఇబ్బందికి అభినందనలు తెలిపారు.

## వరల్డ్స్ స్టేడియం ఇన్నోవేషన్ లీగ్‌లో దేగావతండా యువకుడి ప్రతిభ



రుద్రంగి ప్రభాత వార్త :

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 28, 29వ తేదీల్లో జరిగిన వరల్డ్స్ స్టేడియం ఇన్నోవేషన్ రుద్రంగి మండలందేగావతండా గ్రామానికి చెందిన విద్యార్థి గుగులోత్ సురేష్ అండర్17 విభాగం బాడ్మింటన్ డబుల్స్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతకంసాధించాడు. దేగావతండా గ్రామానికి చెందిన విద్యార్థి గుగులోత్ సురేష్ కాంస్య పతకం సాధించడంతో సంత్ సేవాలాల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్, సర్పంచ్ దేగావత్ సరిత, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీల్లో మెడల్ సాధించడం ఎంతో గర్వకారణంగాఉందని భవిష్యత్తుల్లో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామస్తులు అకాంక్షి ంచారు.

## బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడిగా గసికంటి అరుణ్

**రుద్రంగి ప్రభాత వార్త :**బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా రుద్రంగి మండలకేంద్రానికి చెందిన గసికంటి అరుణ్ నియమితు లయ్యారు. పార్టీ బలోపేతానికి బహుజనుల హక్కుల కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించి పార్టీ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించింది. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అరుణ్ కీలక పాత్ర పోషిస్తారని పార్టీ నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్, జిల్లా అధ్యక్షుడు కొమ్మాట అశోక్, బీఎస్పీ నాయకులకు ఈ సందర్భంగా అరుణ్ కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్, కాన్షీరామ్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తానని, జిల్లాలో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల పలువురు పార్టీ కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త:

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ప్రతాప రామకృష్ణకు చోటు దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్ర రావుకు, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు, జిల్లా అధ్యక్షుడు గోపికి కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణకు బిజెపి నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేగుల మల్లికార్జున్, సంటి అంజి బాబు, మహేష్, కృష్ణ, చిక్కుడు మల్లేశం, బోనాల శివ, గుడిసె మనోజ్ కుమార్ తదితరులున్నారు.



# వేములవాడ వార్త



## పాఠశాల అభివృద్ధికి ఎన్నారై చేయూత

**-ఫర్నిచర్, వాటర్ కూలింగ్ మిషన్ అందజేత**

చందుర్తి ప్రభాతవార్త:



స్వగ్రామంపై మమకారంతో.... చదువుకున్న పాఠశాల పై అభిమానంతో ఆ పాఠశాల అభివృద్ధికి ఎన్నారై ఆర్థిక చేయూతను అందిస్తున్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల శ్రేయస్సు కోసం ఇదే గ్రామానికి చెందిన గడ్డం చిన్న రాఘవరెడ్డి కుమారుడు గడ్డం ఎల్లారెడ్డి వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడగా స్వగ్రామంపై మమకారం, చదువుకున్న పాఠశాల పై అభిమానంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లక్ష ఎనిమిది వేల రూపాయలతో డెస్క్ లను అందజేశారు, అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థుల దాహార్తి కోసం 35 వేల రూపాయల విలువగల వాటర్ కూలింగ్ మిషన్ ను పాఠశాలకు ఎల్లారెడ్డి సోదరుడు గడ్డం రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు, గ్రామ సర్పంచి కటకం మల్లేశం విద్యార్థుల సమక్షంలో వాటర్ కూలింగ్ మిషన్ ను ప్రారంభించారు, ఇప్పటికే చిన్న రాఘవరెడ్డి కుమారులు పాఠశాల భవనాల నిర్మాణం కోసం, విద్యార్థుల క్రీడాస్థలం కోసం విరాళాలు అందజేశారు, అలాగే గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటు కోసం కూడా చేయూతనిచ్చారు, విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడు ముందుంటామని ఎన్నారై ఎల్లారెడ్డి, సోదరుడు గడ్డం రవీందర్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇషాక్ ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి, అనిల్ రావు నాయకులు హన్మంత్,సుమన్, తిరుపతి, అంబాల దాసు,ఏనుగుల లచ్చిరెడ్డి, డాక్టర్ అజీమ్, రాజిరెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, తిరుపతి రెడ్డి,శేఖర్, అంబాల శ్రీకాంత్, చందర్ , స్వామి, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర

కోనరావుపేట ప్రభాతవార్త:



కొనరావుపేట మండల కేంద్రంలో కన్నుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర ఘనంగా హనుమాన్ దీక్ష స్వాములు నిర్వహించారుఆలయ ఆవరణలోఅత్యంత సుందరంగా ముస్తాబు చేసిన వేదికలో వీర ఆంజనేయ ఉత్సవ విగ్రహాన్ని ఆశీనులు చేశారు ఆజనేయ దీక్షపరులు, భక్తుల జేజేద్వానులతో కోలాటాలతో ఆంజనేయ విగ్రహాన్ని పల్లకిలో సేవలో ఊరేగింపుగా మహిళల మంగళహారతులతో ఘనంగా శోభాయాత్రను నిర్వహించారు ఈ కార్యక్రమానికి హనుమాన్ భక్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భీమన్న ఆలయ 18 రోజుల హుండీ ఆదాయం రూ.93,52,748

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 18 రోజుల హుండీ ఆదాయం రూ.93,52,748 వచ్చినట్లు ఈవో రమాదేవి తెలిపారు. మంగళవారం ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. కాగా నగదు రూపంలో రూ.93,52,748 రాగా, మిశ్రమ బంగారం 60 గ్రాముల 100 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 2కిలోల 900 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బందితోపాటు శివ రామకృష్ణ భజన మండలి సేవా సమితి వారు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

**-మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి రూ.10 వేల కోట్ల ఆదాయం**

**-మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్**

మంథని ప్రభాతవార్త:

ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేసిందని మానిఫెస్టోలో చెప్పిన విధంగా ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచితరవాణా సౌకర్యం కల్పించిందని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మంథని బస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం సంబరాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు 290 కోట్ల మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారని వీరి ద్వారా ఆర్టీసీకి రూ.10 వేల కోట్లు ఆదాయం సమకూరిందని ఆయన అన్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉచిత బస్సు సౌకర్యాన్ని కాంగ్రెస్ పార్టీ



మేనిఫెస్టోలో చేర్చి మహిళలకు ఎంతో ఆర్థికంగా లబ్ధి చేకూరే విధంగా చేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళా ప్రయాణికులను గుర్తించి వారికి సన్మాన చేశారు. బస్ డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, ఎలక్ట్రిసిటీ మెంబర్ శశభూషణ్ కాచే, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్టీసీ సిబ్బంది , ప్రయాణికులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి

**-ఈఈ హరిప్రసాద్**

మంథని ప్రభాతవార్త:



ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరిగా ఉంటుందని పదవి విరమణ చేసే లోపు విధి నిర్వహణలో చేసిన పనులు తమకు చిరకాలం గుర్తుండే విధంగా చూసుకోవాలని నీటిపారుదల శాఖ మంథని ఈఈ హరి ప్రసాద్ అన్నారు. మంగళవారం మంథని నీటిపారుదల శాఖ ఉద్యోగి పెండ్రీ ప్రభాకర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి నీటిపారుల శాఖలో చేసిన సేవలు చిరస్మరణీయమని రైతులకు అన్నివేళలా సాగునీటిని అందించే క్రమంలో ప్రభాకర్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ప్రభాకర్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని తోటి ఉద్యోగులు విధి నిర్వహణ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల తో పాటు కుటుంబ సభ్యులు ప్రభాకర్ రెడ్డి సుజాత దంపతులను ఘనంగా సన్మానించారు. స్థానిక ఎస్ ఎల్ బి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్ శర్మ , మాజీ ఎంపీటీసీ వ్యాపారవేత్త శీలం జనార్దన్ రెడ్డి, నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణరెడ్డి, రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షుడు ఎంఎస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలుక సత్తి రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, మాజీ ఎంపీపీ కొండా శంకర్, రిటైర్ ఈఈ బలరామయ్య, డిఈ లు రమేష్ బాబు, రవి, రఫీతో పాటు పలువురు ఏఈలు నీటిపారుదల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మంథనిలో చక్రిభజన

**-పెంజరుకట్ట హనుమాన్ దేవాలయంలో ఏర్పాట్లు**

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య భజన కార్యక్రమంలో భాగంగా గత నెల రోజుల నుండి పెంజరు కట్ట హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న భజన కార్యక్రమంలో భాగంగా నేడు బుధవారం చక్రి భజన నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాటు చేశారు. హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న భజన గత నెల రోజుల నుండి కొనసాగుతోంది. ముగింపు కార్యక్రమంగా హనుమాన్ దేవాలయంలో బుధవారం చక్రి భజన నిర్వహించనున్నారు. నెల రోజుల నుండి భజన పరులకు పెంజరు కట్ట హనుమాన్ దేవాలయం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు



చేశారు. భజన పరులకు మంచినీటి సౌకర్యంతో పాటు ప్రతిరోజు వివిధ రకాల ప్రసాదాలను ఏర్పాటు చేశారు. భజన కార్యక్రమంలో 15 భజన మండలి వారు పాల్గొన్నారు. నేడు నిర్వహించే చక్రి భజనకు దేవాలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమాన్ని పట్టణంలోని భక్తులు భజన పరులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటం

**తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్**
**రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్ల విడుదలకు రాజీ లేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా లో ఉద్యోగ విరమణ పొందిన 26 మంది ఉద్యోగులకు టి. పి. సి. ఏ.మెమెంటోలు, పెన్షనర్స్ పిలుపు పుస్తకాలను హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేసి సన్మానించారు. సభ్యులుగా చేర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన 24 నెలలుగా రాష్ట్రములో 16వేల మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చెందినా వాళ్లకు రావాల్సిన గ్రాట్యూటీ, కమ్యూటెడ్ పెన్షన్, జి. పి. ఎఫ్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ అన్నీ కలిసి ఒక్కొక్కరికి సరాసరి రూ. 50 లక్షల వరకు ఉంటుందని, ప్రస్తుతం వీరందరికీ నెల వారీ పెన్షన్ మాత్రమే వస్తున్నదని, ప్రభుత్వం స్పందించి ప్రతి నెలా ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి ఎప్పటికప్పుడు బెనిఫిట్స్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాథము, పూసాల అశోక్ రావ్, ఎం. డి. యాకూబ్ వెలముల ప్రకాష్ రావు, కండ్లీ గంగాధర్, దుబ్బేశం, సత్యనారాయణ, కట్ట గంగాదర్, ఎం. డి. ఇక్బల్, మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మల్యాల అధ్యక్షులు రెవిన్యూ యాకూ బ్, కార్యదర్శి వీరా రెడ్డి, మండలాల ప్రతినిధులు ఉప్పుగళ్ల మురళి, ఏనుగంటి రాములు, ప్రసాద్, రజాక్, సయ్యద్ యూసుఫ్, కరుణ, విజయలక్ష్మి, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చల్లా

మంథని ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మంథని నియోజక వర్గం కాటారంకు చెందిన చల్లా నారాయణరెడ్డిని పార్టీ నియమించింది. చల్లా నారాయణరెడ్డి భారతీయ జనతా పార్టీలో కొన్ని సంవత్సరాల నుండి కీలక బాధ్యతలు పార్టీ పరంగా నిర్వహించటంతో పాటు ఇటీవల జరిగిన ఎన్నికల్లో పలు ప్రాంతాల్లో ఇన్చార్జిగా వ్యవహరించారు కాగా తన పై నమ్మకం తో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన బాధ్యత కి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటానని, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి ముందు ఉంటానని ఆయన తెలిపారు. తనపై పార్టీ అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులతో పాటు ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి

**-నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధికి సన్మానం**

ముత్తారం, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ కోరారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నూతనంగా నియమితులైన సెగ్గం రాజేష్‌ను కాంగ్రెస్ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేష్‌కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. పార్టీ నమ్మకాన్ని నిలబెడుతూ ప్రజల సమస్యలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ తదితరులున్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**-ముత్తారం ఎస్.ఐ రవి కుమార్**

అడవీ శ్రీరాంపూర్ క్రాస్ వద్ద వాహనాల తనిఖీ

ముత్తారం, ప్రభాతవార్త:

వాహన దారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలు తప్పక పాటించాలని ముత్తారం ఎస్.ఐ రవి కుమార్ సూచించారు. ము త్తారం మండలం లోని అడవీ శ్రీరాంపూర్ క్రాస్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సం దర్భంగా వాహనాలను, ధ్రువీకరణ పత్రా లను పరిశీలించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే సురక్షి తంగా ప్రయాణం చేయగలరని, తప్పకుండా వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ వెంకట రెడ్డి పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను నేటి తరానికి చాటిచెప్పేలా జయంత్యుత్సవాలను నిర్వహించాలి

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మహనీయుల జీవిత చరిత్రను, వారు సమాజానికి చేసిన సేవలను నేటి తరానికి చాటిచెప్పేలా జయంత్యుత్సవాలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏప్రిల్ మాసంలో జరగబోయే వేడుకల నిర్వహణపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని జిల్లా వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# రేషన్ షాప్ సబ్ సెంటర్ ఏర్పాటు

## మంత్రి చొరవతో నల్లగుట్ట ప్రజలకు ఉపశమనం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట ప్రాంత ప్రజలకు ఎట్టకేలకు రేషన్ సమస్యకు పరిష్కారం లభించింది. ఎన్నో ఏళ్లుగా రేషన్ షాప్ లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులకు ఇప్పుడు సబ్ సెంటర్ ఏర్పాటు కావడంతో పెద్ద ఊరట లభించింది. నల్లగుట్ట ప్రాంతంలో రేషన్ షాప్ లేకపోవడంతో అక్కడి రేషన్ కార్డ్ దారులు ప్రతి నెల గ్రామంలోని ఇతర రేషన్ షాపులకు వెళ్లి సరుకులు తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ప్రయాణించి, ఆటో ఖర్చులు భరించడం వల్ల ఆర్థికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యపై నల్లగుట్ట ప్రజలు పలుమార్లు ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిసి రేషన్ షాప్ లేదా సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించక ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. ఇటీవల రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, స్థానిక ప్రజాప్రతినిధులు సమస్యను రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజేల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తడగొండ విజయ్ లు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజల సమస్యను గమనించిన మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు నల్లగుట్టలో రేషన్ షాప్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు వేగంగా చర్యలు తీసుకుని, ఏప్రిల్ నెల కోటాకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ సబ్ సెంటర్ ను



ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా నల్లగుట్ట కాలనీ వాసులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై రేషన్ సరుకుల కోసం గ్రామానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా సౌకర్యం కలగడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఎదురుచూసిన సమస్యకు ఇప్పుడు పరిష్కారం లభించింది. ఇది మా కాలనీకి ఎంతో ఉపయోగకరం అని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా కాలనీవాసి ఇడగొట్టి రాజయ్య తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, నా వయసు 80 సంవత్సరాలు. నేను, నా భార్య ఇద్దరం ఉంటున్నాం. ప్రతి నెల గ్రామములో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న రేషన్ షాప్‌కు వెళ్లి సరుకులు తెచ్చుకోవడం చాలా కష్టంగా ఉండేది. ఇప్పుడు నల్లగుట్ట వద్దే సబ్ సెంటర్ ఏర్పాటు చేయడం మాకు ఎంతో సౌకర్యంగా మారింది. సబ్ సెంటర్ ఏర్పాటు కు కృషి చేసిన స్థానిక నాయకులకు ,మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ ఈదురుగాలులతో పంటలకు తీవ్ర నష్టం

## -380 ఎకరాలకు పైగా దెబ్బతిన్న పంటలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలో సోమవారం అర్ధరాత్రి అకస్మాత్తుగా వీచిన భారీ ఈదురుగాలులు, వర్షం కారణంగా పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా మారిన వాతావరణ పరిస్థితులతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలంలో గొల్లపల్లి ,మల్లన్న పేట, నంది పల్లెలో సుమారు 120 ఎకరాల్లో ఉన్న మామిడి తోటల్లో కాయలు పెద్దఎత్తున రాలిపోవడంతో మామిడి రైతులకు భారీ నష్టం కలిగింది. భీమరాజు పల్లి, శ్రీరాములపల్లి గ్రామాలలో 250 ఎకరాల్లో మొక్కజొన్న పంట పాక్షి కంగా దెబ్బతింది. పది ఎకరాల్లో నువ్వుల పంట కూడా నష్టపోయింది. చేతికొచ్చిన పంటలు నష్టపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పంట నష్టాన్ని మండల వ్యవసాయ అధికారి బొట్ల కరుణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత పంట నష్టం జరిగిన ప్రాంతాలను సందర్శించి నష్టాన్ని పరిశీలించి అంచనా వేశారు మొత్తం వివరాలతో నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుం టామని అధికారులు పేర్కొన్నారు. రైతులు తమ పంట నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని కోరుతున్నారు. అధికారులు త్వరితగతిన స్పందించి రైతులకు న్యాయం



చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రభుత్వం ఆదుకోవాలి



కాషవేణి గణేష్ రైతు వెంగళాపూర్‌గత రెండు సంవత్సరాలుగా మామిడి దిగుబడి సరిగా లేక ఇప్పటికే చాలా నష్టాలు చవిచూశాం. ఈ సంవత్సరం కూడా దిగుబడి అంతంత మాత్రమే కనిపించింది. ఇలాంటి పరిస్థితుల్లో అకాల వర్షం, ఈదురుగాలులతో నా 6 ఎకరాల మామిడి తోటలో కాయలు పూర్తిగా రాలిపోయాయి. పూర్తిగా నష్టపోయాను ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదుకొని తగిన పరిహారం అందించాలి

## రాఘవపట్నంలో పౌర హక్కుల దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కాసారపు భవాని-అరవింద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని తెలిపారు. ముఖ్యంగా వాక్ స్వాతంత్రం, చట్టం ముందు అందరూ సమానులనే భావన, అక్రమ కేసుల నుండి రక్షణ వంటి మౌలిక హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. సమాజంలో ఇంకా కనిపిస్తున్న అంటరానితనం వంటి చెడు ఆచారాలను పూర్తిగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. పౌర హక్కుల దినోత్సవం ద్వారా ప్రజల్లో హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామస్థులు తమ హక్కులను సక్రమంగా వినియోగించుకుంటూ,



చట్టాలను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరవేణి రవి, మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతి గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి బొమ్మెళ్ల నరేష్, వార్డు సభ్యులు అరెల్లి నవ్య మోహన్, ఎండ్రికాయాల గంగాధర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాపు రెడ్డి, గ్రామ పాలనాధికారి జనార్ధన్, ఏఎన్ఎం బుజ్జక్క, ఆశా వర్కర్లు, చరణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో వడగండ్ల వాన

### -నేలరాలిన ధాన్యం

**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండలంలో సోమవారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వాన రైతులకు నష్టం నష్టాన్ని చేకూర్చింది, చందుర్తి మండల కేంద్రంతో పాటు రామన్నపేట, తిమ్మాపూర్, అశీరెడ్డిపల్లి, మల్యాల తదితర గ్రామాలలో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వర్షం కురిసింది. వరి,మొక్క జొన్న వంటలు దెబ్బతిన్నాయి. మామిడి తోటల్లో కాయలు గాలికి రాలిపోయాయి. ముఖ్యంగా చేతికందుతున్న వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలపాలు కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు,వరి పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

# ధర్మపురి వార్త

## అకాల వర్షంతో నేలవాడిన మొక్కజొన్న

ఆవేదనలో రైతులు

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి మండలంలో సోమవారం రాత్రి కురిసిన గాలివానకు వివిధ గ్రామాల్లోని రైతుల కు చెందిన మొక్కజొన్న పంట నేలవాడింది. పంట చేతికి వస్తుందని భావించిన రైతులకు, అకాల వర్షంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అలాగే ప్రస్తుతం మామిడి పంట దిగుబడి తక్కువగా ఉంటుందని భావిస్తున్న మామిడి రైతులకు అకాల వర్షం తీరని బాధను మిగిల్చిందని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాలివానకు మామిడి పూతతో పాటు పిందెలు నేలరాలాయని పేర్కొంటూ తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ధర్మపురి మండల వ్యవసాయ అధికారి రాజకుమార్ ఏ ఈ ఓ లతో కలిసి మంగళవారం పలు గ్రామాలను సందర్శించి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. సుమారు 109 ఎకరాల మేరకు మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని గుర్తించారు. జరిగిన నష్టానికి ప్రభుత్వం ఆదుకోవాలని సదరు రైతులు కోరుతున్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఆవారి చందు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలో సోమవారం అర్ధరాత్రి అకస్మాత్తుగా భారీ ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం రైతులను తీవ్రంగా నష్టపరి చిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపో యిన రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఆవారి చందు కోరారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, అకాల వర్షం రైతులను నిండా ముంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు ఇప్పుడు భారీ నష్టాన్ని చవిచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయ అధికారులను క్షేత్రస్థాయికి పంపి, మొక్కజొన్న, వరి, పసుపు, నువ్వులు వంటి పంటలకు జరిగిన నష్టాన్ని పూర్తిగా అంచనా వేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎంత మేర నష్టపోయారో ఖచ్చితమైన నివేదికను సిద్ధం చేసి, వెంటనే చర్యలు తీసుకుని నష్టపరిహారం అందించాలని కోరారు.

## సేవల సారథికి ఘన వీడ్కోలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన లడే బాపురావు వేములవాడ ఆర్టీసీ డిపోలో 25ఏళ్లుగా బస్సు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తు మంగళవారం పదవి విరమణ పోందారు. ఈసందర్భంగా ఆర్టీసీ డిపోలో వేదికను ఏర్పాటు చేయగా డిపో మేనజర్ శ్రీనివాస్‌తో పాటు పలువురు హాజరై మాట్లాడారు. దశాబ్దాల పాటు ప్రయాణికులకు సురక్షి తంగా గమ్యస్థానాలకు చేర్చిన సేవలు అదర్శనీయమని కొనియడారు. అనంతరం ఆర్టీసీ అధికారులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు డ్రైవర్ బాపురావు, లలిత దంపతులను శాలువతో సన్మానించి సత్కరించి, జ్ఞాపికలను అంద జేశారు. ఇక్కడ ఎస్టీ నారాయణ, ఎంఎఫ్ రాంచంద్రం, సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభలు నిర్వహించాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలుపై సీఎస్ కే. రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక అదనపు సంస్థల కలెక్టర్ జె. అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క



మల్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, ప్రభుత్వ ఉద్దేశం వివరించడంలో లోపాలు ఉండవద్దని అన్నారు. గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, ముఖ్యమంత్రి సందేశంతో సభ ప్రారంభించాలని సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి పథకాల లబ్ధిదారులతో మాట్లాడించాలని అన్నారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం, పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, పాలు లేదా రాగి జావా అందించే చర్యలను వివరించాలన్నారు. కళాకారులతో ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామ అభివృద్ధికి నిధులు వినియోగించాలని ఆదేశించారు. సిఎస్ కే. రామకృష్ణా రావు మాట్లాడుతూ ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతం చేయాలని, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామసభలను విజయవంతం చేయాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన జిల్లాలో అన్ని గ్రామాల్లో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించేలా అధికారులు అంతా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్ లో గ్రామసభల నిర్వహణ, విజయవంతానికి చేపట్టవలసిన ప్రణాళికపై కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూజిల్లా అధికారులు ఏప్రిల్ 2వ తేదీన గ్రామసభలు ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలన్నారు. రైతు భరోసా ఇందిరమ్మ పథకం మహాలక్ష్మి ృ పథకం ఆరోగ్యశ్రీ సన్నబియ్యం రేషన్ కార్డుల పంపిణీ తదితర పథకాలపై అవగాహన కల్పించా లన్నారు. కొత్తగా ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జూన్ 2 నుండి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం గురించి అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సభల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు గ్రామసభల్లో తప్పని సరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఈ మేరకు పకడ్బందీగా గ్రామ సభలను నిర్వహించాలన్నారు. అధికారు లంతా ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్, డిపిఓ జగదీశ్వర్, జెడ్పి సీఈఓ శ్రీనివాసు, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాసు, సంక్షేమ అధికారి సరస్వతి, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్

- జాతీయ ప్రధాన రహదారిపై తాగునీరు వృధా..
- అధికారులు ఉంటే పట్టించుకోరా..?
- అధికారుల పనితీరుపై ప్రజల ఆగ్రహం..

మానకొండూర్, ప్రభాతవార్త :





మానకొండూరు మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధాన రహదారి అయిన ఆదర్శనగర్ బోర్డు ఎదురుగా మిషన్ భగీరథ ప్రధాన పైప్లైన్ లీకేజీ చెంది త్రాగు నీరంతా కలుషితమై నీరు వృధాగా పోతున్న సంబంధిత మండల అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ రహదారి ఆదర్శ నగర్ బోర్డుకు ఎదురుగా ప్రధాన మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ చెంది 15 రోజులు గడుస్తున్నప్పటికీ త్రాగునీరు వృధాగా ప్రధాన రహదారిపై వెళ్లడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా లీకేజ్ అవుతున్న నీరంతా ప్రధాన రహదారిపై పక్కనే ఉన్న గుంతల్లో నీరంతా చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, దుర్వాసన వెదజల్లుతుందని, కలుషితమైన త్రాగునీరు ప్రజలు తాగడం వలన ప్రజలు అనారోగ్యంతో విష జ్వరాలు వస్తాయని సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు పలుమాలు స్థానిక ప్రజలు తెలిపినప్పటికీ అధికారులు ప్రజా సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. మండలంలో మిషన్ భగీరథ అధికారులు ఉన్నారా...? ఉంటే ప్రజా సమస్యలపై ఎందుకు పట్టించుకోవడంలేదు అని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తులను చేపట్టి ప్రజలకు త్రాగునీటిని అందించాలన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం..

### గత ఏడేళ్లుగా నిత్య యోగా సాధన

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రస్తుత సమాజంలో చాలామంది ప్రజలు తమ రోజువారి వ్యవహారాల్లో ఉరుకుల పరుగులతో గడుపుతూ, ఆరోగ్యాన్ని నిరక్ష్యం చేస్తుండగా అందుకు భిన్నంగా ధర్మపురి కి చెందిన నిత్య యోగ సాధన టీం సభ్యులు గత ఏడేళ్లుగా ప్రతిరోజు నిత్య యోగా సాధన చేస్తూ, ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. వివిధ ప్రాంతాలకు చెందిన యోగా గురువులు ప్రతి ఏటా ధర్మపురి పట్టణంలో యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తుండగా, స్థానికులు కేవలం గురువులు నిర్వహించిన శిక్షణ తరగతులకు వెళ్లి యోగ సాధన చేస్తుండేవారు. శిక్షణ తరగతుల అనంతరం ఎవరి పనుల్లో వారు నిమగ్నమై యోగా సాధన మానేస్తుంటారు. కాగా గత ఏడేళ్ల క్రితం ఓ యోగా గురూజీ నిర్వహించిన యోగా శిక్షణ తరగతులకు హాజరైన స్థానికుల్లో కొందరు సభ్యులు ఒక జట్టుగా ఏర్పడి ప్రతిరోజు యోగా నిత్య సాధన చేయడానికి నిర్ణయించుకున్నారు. గత ఏడు సంవత్సరాలుగా సుమారు 20 నుండి 25 మంది సభ్యులు ధర్మపురి నిత్య యోగా సాధన టీం పేరుతో ధర్మపురికి చెందిన రంగ శంకరయ్య ఇంటిపైన గల ఎల్ఐసి కార్యాలయం ఆవరణలో ప్రతిరోజు ఉదయం 5.30 నుండి 7.00 గం.వరకు యోగా సాధన చేస్తున్నారు. ఇట్టి శిక్షణలో ఇద్దరు సభ్యులు యోగ ఇన్స్ట్రక్టర్లుగా వ్యవహరిస్తుండగా,, మిగతా సభ్యులు వారిని అనుకరిస్తూ యోగా సాధన చేస్తుంటారు. యోగాసనాలను 7 పార్ట్ లు గా విభజించి ప్రతిరోజు కొన్ని ఆసనాలు చేయడంతో పాటు, సూర్య నమస్కారాలు, ధ్యాన సాధన చేస్తుంటారు. ఉచితంగా కొనసాగుతున్న ఇట్టి నిత్య యోగా సాధనలో ఆసక్తి ఉన్నవారు ఎవరైనా పాల్గొనవచ్చని సదరు యోగా టీం సభ్యులు పేర్కొన్నారు.

### యోగా సాధనంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

పెద్ది శివకుమార్ (యోగా ఇన్స్ట్రక్టర్)



ప్రతిరోజు యోగా సాధనతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రతిరోజు ఎంత బిజీగా ఉన్నా, ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ యోగా సాధనకు కొంత సమయం కేటాయించుకోవాలి. ప్రతిరోజు యోగా సాధన చేస్తూ, ఇన్స్ట్రక్టర్ గా యోగా టీం సభ్యులతో సాధన చేయిస్తున్నాను.

### నిత్య యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

గొల్లపెల్లి సుమల(యోగా ఇన్స్ట్రక్టర్)



నిత్య యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. ప్రతి ఒక్కరు యోగా సాధనను తమ దినచర్యలో ఒక భాగంగా మార్చుకోవాలి. గత కొన్ని సంవత్సరాల నుండి నిత్య యోగ సాధన చేస్తూ, యోగా ఇన్స్ట్రక్టర్ గా వ్యవహ రిస్తున్నాను.

### ప్రతిరోజు యోగా సాధన చేస్తున్నాం.

రంగ శంకయ్య (నిత్య యోగా సాధకులు)



గత ఏడు సంవత్సరాలుగా ప్రతిరోజు ఉదయం తమ యోగా టీం సభ్యులతో కలిసి యోగా సాధన చేస్తు న్నాం. ప్రతిరోజు ఓ గంట సమయం యోగా సాధనకు కేటాయిస్తే, మిగతా రోజంతా ప్రశాంతంగా ఉంటుంది. ఆసక్తి ఉన్నవారు స్వచ్ఛందంగా పాల్గొనవచ్చు.

### నిత్య యోగ సాధనతో ఆరోగ్యంగా ఉన్నాను

సంగి మంజు(యోగ సాధకురాలు)



గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిరోజు యోగా సాధన చేస్తుండడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నాను. కుటుంబ వ్యవహారాల్లో ఎంత బిజీ ఉన్నప్పటికీ, ప్రతిరోజు ఉదయం యోగ సాధన చేస్తాను

# మహాలక్ష్మి పథకం ద్వారా రూ.10,000 కోట్ల ఆదాయం ఆదా

### -కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** మహాలక్ష్మి ృ పథకం ద్వారా ప్రయాణ చార్జీలలో రూ.10,000 కోట్ల ఆదాయం ఆదా అయినట్లుజిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల నూతన బస్టాండ్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూమహాలక్ష్మి పథకం ద్వారా ప్రయాణ చార్జీలలో రూ.10,000 కోట్ల ఆదాయం ఆదా అయిందని తెలిపారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, మరియు ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ ప్రయాణించే కొంత మంది మహిళలకు జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానం చేసి, బహుమతులు అందించారు. మహిళల భాగస్వామ్యం ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సమిండ్ల వాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఆర్టిజన్ల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### టీజీ ట్రాన్స్కో స్టేట్ అసిస్టెంట్ సెక్రటరీ దుర్గం విశ్వనాద్



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీజీ ట్రాన్స్కో స్టేట్ అసిస్టెంట్ సెక్రటరీ (టిఈఈ 1104 యూనియన్) దుర్గం విశ్వనాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై పోరాడుతున్న టీవీఏఈ జేఏసీకి 1104 యూనియన్ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఒకే సంస్థలో ఎంప్లాయిస్‌కు ఒక రూల్, ఆర్టిజన్స్‌కు మరో రూల్ ఉండటం సరికాదని, ఆర్టిజన్లకు బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్లను రద్దు చేసి, ప్రస్తుతం ఉన్న ఏపీఎస్.ఈ.బీ సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని కోరారు. అలాగే ఆర్టిజన్ల విద్యా అర్హతను బట్టి వారికి కన్వర్షన్ ఇప్పించాలని హితవు పలికారు. స్టాండింగ్ ఆర్డర్ల వల్ల కార్మికులు తమకు రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరియు యాజమాన్యం వెంటనే స్పందించని ఎడల, ఏప్రిల్ 8 నుండి ఆర్టిజన్ కార్మికులు చేపట్టే నిరవధిక సమ్మెకు తమ యూనియన్ ముందుండి మద్దతు తెలుపుతుందని స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆర్టిజన్ కార్మికుల పక్షాన పోరాడుతామని దుర్గం విశ్వనాథ్ పిలుపునిచ్చారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలవ్వాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రక్తదానం చేసి ప్రాణదాతలవ్వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత పిలుపునిచ్చారు. ఏప్రిల్ 7 వరల్డ్ హెల్త్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 4న డిస్ట్రిక్ట్ కోర్టు కాంప్లెక్స్‌లో బ్లడ్ డోనేషన్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 7 వరల్డ్ హెల్త్ డేను పురస్కరించుకొని ప్రతీ సంవత్సరం ఏదో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఇందులో భాగంగా బార్ ప్రెసిడెంట్ మల్లేశం, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజగోపాల్, మెంబర్ డివిఎస్ మూర్తి, లయన్స్ క్లబ్ పెద్దపల్లి అధ్యక్షుడు రామ!!కష్ణ సమన్వయంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తలసేమియా బాధితుల కోసం ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలని కోరారు. హైకోర్టు జడ్జి కోర్టు ఇనాగ్రేషన్ కోసం వస్తున్న సందర్భంగా వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**రాష్ట్ర ప్రభుత్వ నూతన విధానం ప్రకారం,ఏప్రిల్ 1వ తేదీ నుండి జిల్లాలో ఇసుక రవాణా ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలోనే జరగాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,గనులు,భూగర్భ శాఖ మంత్రుల సమక్షంలో జరిగిన గనుల శాఖ సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తహశిల్దార్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు ఏప్రిల్!! నెల 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇసుక రవాణా కేవలం!!మన ఇసుక వాహనం!!ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే జరుగుతున్నందున ఏప్రిల్ 1 నుండి ఎలాంటి మాన్యువల్ రశీదులు లేదా పాత పద్ధతిలో ఇచ్చే అనుమతి పత్రాలను అనుమతించకూడదని,వాటికి ఎటువంటి చెల్లుబాటు ఉండదని తహశిల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు.జిల్లాలో ఇసుకతో పాటు మొరం, గ్రానైట్,ఇతర ఖనిజాలను ఎవరైనా అక్రమంగా తవ్వినా లేదా రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అన్ని మండలాల తహశిల్దార్లు ప్రభుత్వ నిర్ణయాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, నిబంధనలు అతిక్రమించే వాహనాలపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ హెచ్చరించారు.

## ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

### .పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**రిజర్వేషన్ అభ్యర్థులు లేక ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేయకుండా వెంటనే భర్తీ చేయాలని పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ స్కూల్ అసిస్టెంట్ (.సోషల్ ) గవర్నమెంట్ హై స్కూల్ కాజీపూర్ జగిత్యాల గారి ఉద్యోగ విరమణ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని వారు కోరారు

## ముగిసిన ఖని బార్ అసోసియేషన్ ఎన్నికలు

### అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా బల్మూరి,గుజ్జేటి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బల్మూరి అమరేందర్ రావు,ప్రధాన కార్యదర్శి గా గుజ్జేటి సత్యనారాయణ ఎన్నికయ్యారు.మొత్తం 243 మంది న్యాయవాదులు గల బార్ అసోసియేషన్ కు మంగళవారం జరిగిన ఎన్నికల్లో 228 ఓట్లు పో లు కాగా అధ్యక్షుడిగా ఎన్నికైన బల్మూరి అమరేందర్ రావు కు 105 ఓట్లు రాగా ,సమీప ప్రత్యర్థి తౌటం సతీష్ కు 78 ఓట్లు వచ్చాయి.ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన గుజ్జేటి సత్యనారాయణ కు 102 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి సీతామర్తి చంద్రశేఖర్ కు 66 ఓట్లు వచ్చాయి.వైస్ ప్రెసిడెంట్ గా కుడిది వెంకటేష్ కు 89 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి రామ టెంకి శ్రీనివాస్ కు 57 ఓట్లు వచ్చాయి.సంయుక్త కార్యదర్శి గా కుమార్ ముచ్చకుర్తి ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.కోశాధికారిగా రాగిని మహేశ్వరం,లైబ్రరీ సెక్రటరీ గా గజ్జెల ప్రసన్న ,క్రీడా సాంస్కృతిక కార్యదర్శి గా అసంపల్లి రవీందర్ ,మహిళా ప్రతినిధి గా ముక్కెర అంజలి ,సీనియర్ కార్యవర్గ సభ్యుడు (30 సంవత్సరాలు)జాగీరు రాజయ్య,సీనియర్ కార్య వర్గ సభ్యుడు (20 సంవత్సరాలు) జవ్వాజి శ్రీనివాస్ ,మహిళా కార్య వర్గ సభ్యురాలు (10సంవత్సరాలు)చెలికల పద్మజ ,జూనియర్ కార్య వర్గ సభ్యులుగా మార్కాపురి తిలక్,దాట్ల కిరణ్,ఎం డి షానవాజ్ ఖాన్,చిదురాల రమేష్ ఎన్నికయ్యారు.కాగా అత్యంత ఉత్కంఠ భరితం గా జరిగిన ఈ ఎన్నికల్లో ఫలితాలు ఇదేరోజు వెల్లడించారు. ఎన్నికల అధికారులు నడిపల్లి కిషన్ రావు,కొసన శ్రీనివాస్ రావు ,అసిస్టెంట్ గా నూనె సత్యనారాయణ ,గూడెల్లి సువర్ణ వ్యవహరించారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 1 మరియు 2 వ తేదీలలో హిందీ అనువాదంలో శిక్షణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న "అకాడెమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ ఫర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజెస్ -100 డేస్ ఇనిషియేటివ్"లో భాగంగా, జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హిందీ విభాగం మరియు శాతవాహన విశ్వవిద్యాలయం సంయుక్తంగా!!ఏప్రిల్ 1, 2 తేదీలలో "హిందీ అనువాదంలో శిక్షణ"పై రెండు రోజుల కార్యశాల నిర్వహించనున్నారు. ఈ కార్యశాలకు సంబంధించిన బ్రోచర్‌ను ప్రొఫెసర్ సతీష్ కుమార్ పెద్దపల్లి నేడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందీ అనువాదంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఈ కార్యశాల విద్యార్థులు, అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారి భవిష్యత్ కెరీర్ అవకాశాలకు దోహదపడుతుందని తెలిపారు. కార్యశాల ద్వారా హిందీ అనువాదంలో ప్రాయోగిక పరిజ్ఞానం అందించడంతో పాటు, విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను మెరుగుపరచడమే ప్రధాన లక్ష ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యశాలలో మోలానా మోలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ హిందీ ప్రొఫెసర్ పఠాన్‌రహీం!!!ఖాన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ!!!ప్రొఫెసర్ మాయాదేవి, డా.ఎల్. కొమురా రెడ్డి, డా. ఇ.రాజ్ కుమార్, డా. డి అనంతలక్ష్మి ్మ, శ్రీ ఏ. సాంబశివరావు, డా. టి రాజేశ్వరరావు తదితర హిందీ సహాయక ఆచార్యులు తమ బోధనతో హిందీ మరియు ఇంగ్లీషు అనువాద శిక్షణను నిర్వహించనున్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని హిందీ విభాగాధిపతి మరియు కార్యశాల నిర్వాహకులు ప్రొఫెసర్ డా. వాసాల వరప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ డా. కె. రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డా. జి. చంద్రయ్య, డా. టి. ప్రమోద్ కుమార్, అలాగే అధ్యాపకులు డా. సంగీత రాణి, జి. రామచంద్రం, డి. సుజాత, డా. వి. జమున, జి. నీరజ, డా. జి. శ్రీలత తదితరులు కార్యశాల నిర్వహణకు కృషి చేస్తున్న హిందీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. వాసాల వరప్రసాద్‌ను అభినందించారు.




## కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో ఎందుకు జాప్యం

### మాజి జెడ్పీ చైర్మన్ దావా వసంత



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో జరుగుతున్న జాప్యంపై జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. చలగల్ గ్రామంలో ఈ విద్యాలయం కోసం గతంలో కేటాయించిన స్థలాన్ని ఆమె బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే తీరుపై నిప్పులు చెరిగారు.రాజకీయాల కోసం విద్యను బలి చేస్తారా?నూతన విద్యా సంవత్సరం ప్రారంభానికి కొద్ది రోజులే సమయం ఉన్నా,ఇప్పటికీ స్థల ఎంపికపై స్పష్టత లేకపోవడం దురదృష్టకరం అని వసంత సురేష్ అన్నారు.పొరుగు జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాల్లో అడ్మిషన్ల ప్రక్రియ మొదలవుతుంటే,జగిత్యాలలో మాత్రం ఇంకా స్థల వివాదాల దగ్గరే ఆగిపోవడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటని ఆమె ప్రశ్నించారు.పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని జగిత్యాల ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని ఆమె ఆరోపించారు.ప్రజలందరికీ అందుబాటులో ఉండే చలగల్ గ్రామ ప్రాంతంలోనే కేంద్రీయ విద్యాలయాన్ని నిర్మించాలని ఆమె డిమాండ్ చేశారు.కేసీఆర్ ప్రభుత్వం హయాంలోనే జగిత్యాలకు నవోదయ, కేంద్రీయ విద్యాలయాల కోసం ప్రపోజల్స్ పంపి, ఎంతో కష్టపడి సాధించుకున్నామని గుర్తు చేశారు.ఇప్పుడు ఆ క్రెడిట్ తమకు దక్కదనే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే రాజకీయ రంగు పూస్తూ జాప్యం చేస్తున్నారని విమర్శించారు. అధికారులు,ప్రభుత్వం ఇప్పటికైనా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా తక్షణమే స్థలాన్ని ఖరారు చేసి పనులు ప్రారంభించాలని ఆమె కోరారు.రాజకీయ కొట్లాటల మధ్య విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారకూడదని,త్వరలోనే దీనిపై స్పష్టత ఇవ్వకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు మాజీ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆసిఫ్ బి ఆర్ఎస్ నాయకులు ఎల్లా రాజన్న నలువాల తిరుపతి పూదరి శ్రీను బాలే చందు చెట్లపల్లి మోహన్ రెడ్డి పిండం శ్రీను బొల్లారపు ముత్యం మహేష్,గంగారం,ఎండి షేర్,ఎండి సైఫ్ నరసయ్య,బొల్లారపు గంగాధర్ రెడ్డి,రంజిత్ సంకీర్తన్,సంజయ్,రవి,గంగారం తదితరులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

### - వేములవాడ రాజన్న ఆలయ ఈవో రమాదేవి

వేములవాడ, ప్రభాతవార్త:

గోవుల సంరక్షణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి సూచించారు. తిప్పాపురంలోని గోశాలను ఈవో రమాదేవి, జిల్లా వెటర్నరీ అనిమల్ హస్బండ్రీ అధికారి రవీందర్ రెడ్డితో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులను ఎండ వేడి ప్రభావం నుంచి రక్షించేందుకు చేపట్టిన చర్యలను వారు పరిశీలించారు. గోశాల చుట్టూ గ్రీన్ నెట్ ఏర్పాటు, జంబో కూలర్లు, ఫ్యాన్లు, చలువ పందిళ్లు వంటి సౌకర్యాలను సమీక్షించారు. అలాగే గోవులకు తాగునీరు, కార్న్ లైలెజ్ సరైన విధంగా అందుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించారు. గోవులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా చూసి, వాటికి పెట్టి గోవులు తింటున్నాయా అనే విషయాన్ని కూడా ఈవో గమనించారు. గోవుల ఆరోగ్య పరిస్థితిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోశాలలో పని చేస్తున్న సిబ్బందితో మాట్లాడి గోవుల సంరక్షణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదే సందర్భంలో రాజన్న కోడె మొక్కుల నిర్వహణ, వాటి ప్రాముఖ్యత గురించి కూడా వివరంగా చర్చించారు. ఈ తనిఖీలలో పర్యవేక్షకులు విజయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ గొట్టం రవి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భీమన్న ఆలయ 18 రోజుల హుండీ ఆదాయం రూ.93,52,748

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 18 రోజుల హుండీ ఆదాయం రూ.93,52,748 వచ్చినట్లు ఈవో రమాదేవి తెలిపారు. మంగళవారం ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. కాగా నగదు రూపంలో రూ.93,52,748 రాగా, మిశ్రమ బంగారం 60 గ్రాముల 100 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 2కిలోల 900 గ్రాములు వచ్చినట్లు తెలిపారు.

## ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

.పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**రిజర్వేషన్ అభ్యర్థులు లేక ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేయకుండా వెంటనే భర్తీ చేయాలని పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ స్కూల్ అసిస్టెంట్ (.సోషల్ ) గవర్నమెంట్ హై స్కూల్ కాజీపూర్ జగిత్యాల గారి ఉద్యోగ విరమణ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని వారు కోరారు అనంతరం మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ గారి సేవల ను కొనియాడారు లతీఫ్ ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ ఆఫీజ్ మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రహీం జమైతే ఇస్లామీ హిందూ జగిత్యాల జిల్ల అధ్యక్షులు షోయబ్ ఉల్లాక్ ఉపాధ్యాయలు శ్రీనివాస్ ఖతిబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని వారి కార్యాలయం లో కలిసి జగిత్యాల నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. జగిత్యాల నియోజకవర్గం లో అనేక వంతెనలు చెడిపోయినాయి. అదేవిధంగా రామాజీపేట, రాయికల్, పెంబట్ల బ్రిడ్జ్ ల పని పూర్తి అయినా గాని వాటి అప్రోచ్ రోడ్డు పూర్తి కాలేదు అని. పలు చోట్ల రోడ్ల రెన్యూవల్ చేయాల్సిన అవసరం ఉందనీ,నూతన రోడ్లు కూడా మంజూరు ఇప్పించాలని సారంగాపూర్ పోతారం,జగిత్యాల పోతారం, అంతర్గం నూతన రోడ్లు కావాలని నూతనంగా కొన్ని బ్రిడ్జ్‌లు గోవిందపల్లి బ్రిడ్జ్, నర్సింగ పూర్ బ్రిడ్జ్, పెరకపల్లి బ్రిడ్జ్, లో లెవెల్ బ్రిడ్జి లు రాయికల్ సారంగాపూర్ మండలంలో బ్రిడ్జి లు ఉన్నాయి,కొత్త వాటికి టెండర్ పిలవాల్సిందిగా వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్ కి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కి జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నవీన్ నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు సురభి నవీన్ కుమార్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రెండవసారి నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు ఉత్తర్వులు జారీ చేశారు. రెండోసారి నియామకమైన నవీన్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి అధికారంలోకి తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని, భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పనిచేస్తానన్నారు. నవీన్ నియామకం పట్ల పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## సామాజిక సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

ఎస్‌కేఎన్‌ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.అశోక్







**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల పట్టణ కేంద్రంలో గల ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రభుత్వం చేపట్టిన 'వంద రోజుల అకాడమిక్ ప్రోగ్రాం'లో భాగంగా రెండు రోజుల పాటు నిర్వహించిన 'ఎన్‌జీఓలుఅభివృద్ధి రంగం'పై అవగాహన సదస్సు ఘనంగా ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వాలెడిక్టరీ కార్యక్రమంలో విద్యార్థుల సామాజిక అవగాహన నైపుణ్యాభివృద్ధిపై నిపుణులు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. అశోక్ మాట్లాడుతూ,విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకూడదని,అది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థులు సమాజంతో అనుసంధానమై,సేవాభావంతో ఎదుటివారికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన శాతవాహన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఎస్.సుజాత మాట్లాడుతూ,ప్రస్తుత గ్లోబల్ ప్రపంచంలో విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నాలజీ పరిజ్ఞానం,నాయకత్వ లక్షణాలు వంటి అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.స్థానికంగా నేర్చుకో ప్రపంచానికి సేవ చేయి.అనే దృక్పథంతో విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయ సోషల్ వర్క్ విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.శ్రీధర్ మాట్లాడుతూ,యువత గ్రామీణ సమస్యలైన పేదరికం,నిరుద్యోగం,ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవాలని కోరారు.వీటి పరిష్కారానికి కృషి చేసినప్పుడే దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.రెండు రోజుల పాటు సాగిన ఈ సదస్సులో ఎన్‌జీఓల పాత్ర,అభివృద్ధి రంగంలో ఉన్న అవకాశాలపై వివిధ సెషన్లు,చర్చల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్ సమర్థవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కె. శ్రీనివాస్,ఎన్‌సిసి ఆఫీసర్ డా.పి.రాజు,డా. జి.వి.ఆర్.సాయి మాధుకర్,గోవర్ధన్,లైబ్రేరియన్ కె.సురేందర్,కవిత,సుప్రియా,దివ్య,రాజిత, గట్టయ్య,డా.మహేష్,స్వరూపరాణి,నరేష్ తదితరులు సహకరించారు.వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుండి విద్యార్థులు,ఎన్‌సిసి కేడెట్లు, అసిస్టెంట్ వాలంటీర్లు,నాన్‌టీచింగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

సర్పంచ్ లక్ష్మి మ్రరాజం

**తంగళ్ళపల్లి ప్రభాతవార్త.**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా టిపిఎంపిఎల్ 2 క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ క్రికెట్ పోటీలను స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు క్రీడలను ఉత్సాహంగా,ఉత్తేజంతో జరుపుకొని క్రీడలను ఆస్వాదించాలని,మంచిగా ఆడడానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని, గెలుపోటములు,సహజమని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, సర్పంచ్ మోర లక్ష్మి మ్రరాజం,ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు అసాని శ్రీకాంత్ రెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,సిరిసిల్ల నియోజక యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్,జోర్రిగాల భవన్,బాలసాని రాము,కడారి నవీన్ రెడ్డి,అలువలా ప్రేమ్,గుంటి అనిల్, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు..



## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

ఏప్రిల్ 1 నుండి ఆన్లైన్ పద్ధతిలోనే విక్రయాలు జరగాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వ నూతన విధానం ప్రకారం,ఏప్రిల్ 1వ తేదీ నుండి జిల్లాలో ఇసుక రవాణా ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలోనే జరగాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,గనులు,భూగర్భ శాఖ మంత్రుల సమక్షంలో జరిగిన గనుల శాఖ సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తహశిల్దార్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు ఏప్రిల్!! నెల 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇసుక రవాణా కేవలం!!మన ఇసుక వాహనం!!ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే జరుగుతున్నందున ఏప్రిల్ 1 నుండి ఎలాంటి మాన్యువల్ రశీదులు లేదా పాత పద్ధతిలో ఇచ్చే అనుమతి పత్రాలను అనుమతించకూడదని,వాటికి ఎటువంటి చెల్లుబాటు ఉండదని తహశిల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు.జిల్లాలో ఇసుకతో పాటు మొరం, గ్రానైట్,ఇతర ఖనిజాలను ఎవరైనా అక్రమంగా తవ్వినా లేదా రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అన్ని మండలాల తహశిల్దార్లు ప్రభుత్వ నిర్ణయాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, నిబంధనలు అతిక్రమించే వాహనాలపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ హెచ్చరించారు.ప్రభుత్వ లక్ష ్యం ప్రకారం ఇసుక రవాణాలో పారదర్శకతను పెంచేందుకు రవాణాదారులు,ప్రజలు ఈ ఆన్‌లైన్ విధానాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

## అకాల వర్షానికి పంట నష్టం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :





కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి వేసిన ఈదురుగాలులతో, కురిసిన వర్షంతో పంటలు తీవ్రంగా నష్టపోయాయి. ఈ సందర్భంగా అగ్రికల్చర్ అధికారి నాగమణి మండలంలోని అన్ని గ్రామాలలో భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో నాగమణి మాట్లాడుతూ 260 ఎకరాలలో వరి, 45 ఎకరాలలో మొక్కజొన్న, 510 ఎకరాలలో మామిడి నష్టపోయినట్టుగా ప్రాథమిక నివేదిక జిల్లా స్థాయి అధికారులకు పంపడం జరిగిందన్నారు. కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన రాజేశ్ అనే వ్యక్తి కి సంబంధించిన సిఫ్ట్ కారును తన ఇంటిపక్కన నిలిపాడు. అర్ధరాత్రి భారీ ఈదురుగాలులతో కురిసిన వర్షం కారణంగా రెండవ అంతస్తు పైనున్న గోడ కూలీ కింద ఉన్న కారుపై పడడంతో కారు పూర్తిస్థాయిలో ధ్వంసం అయ్యింది. ఏవో వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్ , రాఘవేంద్ర , ఫమీనా, శ్రీహరి, సంగెం, ఏకీన్పూర్ గ్రామ రైతులున్నారు.

## దూరవిద్య ఉద్యోగి కుమారస్వామి కి సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ దూరవిద్యలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఓరుగంటి కుమారస్వామి ని సన్మానించారు. ఈ సందర్భంగా దూరవిద్య సంచాలకులు ఆచార్య సురేష్‌లాల్ మాట్లాడుతూ సంస్థఅభివృద్ధికి నిబద్ధతతో విధులు నిర్వహించి సహచరులు, విద్యార్థుల అభిమానాన్ని పొందారని ఆచార్య బి.సురేష్ లాల్ తెలిపారు. ఆచార్య జి. సమ్మయ్య మాట్లాడుతూ కుమారస్వామి ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి, 1990లో క్లాస్ ఫోర్త్ ఉద్యోగిగా దూరవిద్యలో చేరి జూనియర్ అసిస్టెంట్‌గా పదవి విరమణ పొందుతున్నారన్నారు. పదవీవిరమణ అనంతరం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవితాన్ని గడపాలని కోరారు. అనంతరం కుమారస్వామిని దూరవిద్య కేంద్రం ఉద్యోగులు సన్మానించారు.